మన సమగ్ర
RNI NO:TGTEL/25/A5443

# ప్రజావాణి

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 02.07.2026 | సంపుటి : 01 | సంచిక : 177 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 02.07.2026 | Volume : 01 | Issue :177 | Pages : 12 | Cost : 2/- |







## ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

**- ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి**

- శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



**హైదరాబాద్,జూలై 01 :** ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నా రు. హెచ్ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖల కు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని మిగతా2లో...



## ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకెళ్లాలి
- కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పిలుపు

**అనంతపురం,జూలై 01 :** ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి ప్రసంగించారు. ఎన్నో కలలతో వర్సిటీలోకి విద్యార్థులు అడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయారవుతారు. వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మిగతా2లో...



## ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

**అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు**

**హైదరాబాద్,జూలై 01 :** రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షాసమావేశాన్ని మిగతా2లో...

## అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

- ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
- సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి
- అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్



**హైదరాబాద్,జూలై 01 :** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త మిగతా2లో...

## రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

**- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్,జూలై 01 :** రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ మిగతా2లో...

## చర్చకు సిద్ధమే...

**- దమ్ముంటే తేదీ, స్థలం, సమయం చెప్పు**

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రతిసవాల్

ప్రభుత్వ వైఫల్యాలు నిరూపించకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా

అబద్ధాలు ఆపి ?ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు



**హైదరాబాద్,జూలై 01 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాలు, రైతన్నల దుస్థితి, వ్యవసాయ సంక్షోభం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వంటి ఏ అంశంపైనైనా ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. దమ్ముంటే తేదీ, స్థలం, సమయం చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ప్రతిసవాల్ విసిరారు. వరంగల్, హైదరాబాద్‌లో అసెంబ్లీ, బోధి పెవిలియన్, ప్రెస్‌క్లబ్, అశోక్‌నగర్ చౌరస్తా ఎక్కడికైనా తానే స్వయంగా వస్తానని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపైనా, మిగతా2లో...

## రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు

- అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
- వైఫల్యాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్



2లో

## ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

**- నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి**

**- డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర**



**హైదరాబాద్,జూలై 01 :** డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య మిగతా2లో...

## నేడు తెలంగాణ కేబినెట్ భేటీ



2లో

# అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు.

గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు. సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించ డం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిం చేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించా రు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షం లో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

# చర్చకు సిద్ధమే...

(మొదటి పేజీ తరువాయి)

రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గణాంకాలతో సహా నిరూపించడంలో తాను విఫలమైతే అక్కడికక్కడే రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబం, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపిడీ వల్లే తెలంగాణ దివాలా తీస్తున్నదని విమర్శించారు. ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదంటున్న రేవంత్ రెడ్డి, 72 సార్లు ఎందుకు వెళ్లారో చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి రేవంత్ రెడ్డి నిత్యం అబద్ధాలు చెప్తున్నారని అన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2023 వరకు తెలంగాణ అప్పు రూ.3.50 లక్ష?ల కోట్లని పార్లమెంటులో కేంద్రం చెప్పిందన్నారు. ఇందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన అప్పు రూ.72 వేల కోట్లు, కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన అప్పు రూ.2.78 లక్షల కోట్లని వివరించారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి రూ. 8.11 లక్షల కోట్లు అప్పు చేశారంటూ నిత్యం అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అప్పులే కాకుండా రాష్ట్ర ఆదాయంతో పాటు అప్పులకు కడుతున్న వడ్డీ లెక్కలపైనా సీఎం తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం చెప్పింది నమ్మాలా?, కాగ్ చెప్పింది నమ్మాలా?అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికే రూ.1.13 లక్ష?ల కోట్లు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. రైతు బంధు ఇవ్వకుండా, సంపూర్ణ రుణమాఫీ చేయకుండా, కౌలు రైతులకు, రైతు కూలీలకు చెప్పిన ఆర్థిక సహాయం చేయలేదన్నారు. రైతాంగానికి బాకీ పడ్డ రూ.1.13 లక్ష?ల కోట్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. ఎకరానికీ రైతుభరోసా ఆశీర్వాద సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. రైతాంగానికి, విద్యార్థులకు, మహిళలకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ రాహుల్ గాంధీకి మాత్రం రూ.వెయ్యి కోట్లు ఇస్తానంటూ రేవంత్‌రెడ్డి చెప్తున్నారని తెలిపారు.ఆ డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. డబ్బుల్లేవంటూనే రూ.200 కోట్లతో సీఎం క్యాంపు కార్యాలయాన్ని నిర్మించుకున్నారని అన్నారు. యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అబద్ధాలు మాట్లాడ్డం ఆపి ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టిపెట్టాలని హితవు పలికారు. రాష్ట్రం గురించి అడ్డగోలుగా మాట్లాడి ప్రజల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దని కోరారు. రానున్న రోజుల్లో బాహుబలి సినిమాలో భల్లాల దేవునికి పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఆయన నమ్మిన హిట్లర్‌కి ఎలాంటి ముగింపు కలిగిందో అలాంటి ముగింపునే ప్రజలు రేవంత్ రెడ్డి రాజకీయ జీవితానికి ఇస్తారని అన్నారు. ఆయన అభద్రతాభావంలో ఉన్నారని చెప్పారు. రూ.15 లక్ష?లు ఇస్తానని మోడీ, రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తానని రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు. కృష్ణా, గోదావరి జలాలను గురుదక్షిణ కింద చంద్రబాబుకు అప్పగించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. 280 ఎకరాల భూమిని కొల్లగొట్టేందుకు ప్రభుత్వం మెట్రో రైల్‌ను స్వాధీనం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, విప్ కెపి వివేకానంద, మాజీ ఎమ్మెల్యే ఏ జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్వీ అధ్యక్ష?్నలు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు తుంగబాలు, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ రాకేశ్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

# రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు

**హైదరాబాద్,జూలై 01 :** శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బ్జడెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా?

లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు.

ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో, అన్నదాతను ఎలా మోసం చేశారో నిరూ పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. దీనిపై చర్చిం చేందుకు కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఏ వేదికపె నైనా తాము సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు.

# ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా



హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అదె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసు కొస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని కోరుతూ, డా. డే సందర్భంగా మరోసారి రాష్ట్రంలోని వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ఐఎ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్దిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బ్జడెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల ప్రాత ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొన్నారు.ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. వేల మంది విద్యార్థులున్నా.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాలు సాధించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

# ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన సమస్యలు, సవాళ్లను సిఎస్ కు వివరించారు. అలాగే జిల్లాలలో అమలు చేసిన వినూత్న విధానాలతో సానుకూల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలను అందించారు. కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. సమీక్షాసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, నోడల్ అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

**హైదరాబాద్,జూలై 01 :** తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

# బిజెపి ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా.. కాంగ్రెస్‌ను ‘ఢీ’ కొట్టలేదు




**హైదరాబాద్,జూలై 01 :** బిజెపి ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తమ పార్టీని ‘ఢీ’ కొట్టలేదని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ముక్త్ భారత్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. బిజెపి నేతలు ఓట్ల దొంగలని, తమ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సీటునూ చోరీ చేశారని ఆయన మండిపడ్డారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన అట్టర్ ప్లాఫ్ అయ్యిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో బిజెపికి అవకాశం లేదని, అవసరమూ లేదని అన్నారు. మూడు రోజుల పర్యటనలో ఏం చేశారని, కనీసం పరిస్థితుల మీద, కుల సమీకరణల మీద ఉద్యమం మీద అవగాహన ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఏఐసిసి అగ్ర నేత సోనియా గాంధీ వల్ల, వేల మంది ప్రాణ త్యాగం వల్ల రాష్ట్రం సాకారం అయ్యిందని ఆయన పునరుద్ఘాటించారు.

## జోగిపేటలో ముస్లిం సోదరుల సమాధుల గేటు ముందు వర్షపు నీరు నిల్వ -- ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**మన సమగ్ర ప్రజావాణి జులై 01 (జోగిపేట) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్--జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరుల సమాధుల ప్రధాన గేటు ముందు వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై నీరు చేరిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందిగా ప్రయాణిస్తున్నారు.సమాధుల వద్దకు వచ్చే ప్రజలు కూడా నీటిని దాటుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి నీరు తొలగించి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

## మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





**మంథని నియోజక వర్గం, జూలై 01, ప్రజావాణి:** మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే నీ కేక్ కట్ చేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం జూలై 1న దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. 1991 నుండి భారత ప్రభుత్వం ఈ రోజును అధికారికంగా వైద్యుల దినోత్సవంగా జరుపుతోంది.ఈ సందర్భంగా సూపరింటెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రాత్రింబవళ్లు సేవలందిస్తున్న తోటి వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.ఆధునిక వైద్య సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, రోగికి ధైర్యం చెప్పే వైద్యుడి మానవీయ స్పర్శకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు.ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమనే లక్ష్యంతో సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకుంటూ వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ వారు ఆసుపత్రిలోడాక్టర్స్ నీ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేష్,వెన్నెల, ఆకాంక్ష,రవళి, హెడ్ సిస్టర్ వినయకుమారి,అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని
- మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై సమగ్రంగా చర్చించారు.నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలెక్టర్‌ను కోరారు.అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని కలెక్టర్ మనూ చౌదరి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## షాపుల ముందు చెత్త వేసిన వ్యాపారులకు జరిమానా




**మంథని నియోజక వర్గం, జూలై 1, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలో షాపుల ముందు రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై చెత్త వేస్తున్న వ్యాపారులపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. పారిశుధ్య విభాగం తనిఖీల్లో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు ఉల్లంఘించిన షాపు యజమానులకు కమిషనర్ ఆదేశాల మేరకు అక్కడికక్కడే జరిమానాలు విధించారు.ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి వ్యాపారి తమ షాపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి డస్ట్‌బిన్లు వినియోగించాలని కమిషనర్ ఎన్. మనోహర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

## సంక్షేమ పథకం లబ్దిదారులకు చెక్కులు అందజేసిన పల్లె గ్రామ సర్పంచ్



**ఆర్మూర్ టౌన్, జూలై 01 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ మండలంలోని పల్లె గ్రామంలో గొర్రెల, బర్రెల షెడ్ల నిర్మాణానికి మంజూరైన ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ బుధవారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్క రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నా రెడ్డి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అది రూపాకు రూ.71,486, తోటపల్లి జలకు రూ.56,091, జోరిగే యశస్వినికి రూ.51,904 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ అధ్యక్షుడు రామ్‌సన్, మాజీ ఉపాధ్యక్షుడు జోరిగే ధర్మయ్య, కొంపల్లి సుధాకర్, సాయిగౌడ్, రాగం నరేష్, బుమేష్, అశోక్, బాపి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిపిఆర్ఓ వేధింపులు, కక్ష సాధింపు చర్యలపై ఐ అండ్ పిఆర్ కమిషనర్ కు ఫిర్యాదు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 01 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిపిఆర్ఓ స్వర్ణలత విలేకరుల పట్ల కక్ష సాధింపు చర్యలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ముకుంద రెడ్డి, జాయింట్ డైరెక్టర్ జగన్ లకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కమిటీ విషయంలో, అక్రిడిటేషన్ల జారీ విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కమిటీ నియామకంలో ఒక సామాజిక వర్గానికి, ఒక యూనియన్ కు అధిక ప్రాధాన్యతనిస్తూ కమిటీని నియమించారని వివరించారు. కమిటీ నియామకంపై అనేక దినపత్రికలలో వార్తా కథనాలు ప్రచురితమయ్యాయని వారు తెలిపారు. ఈ విషయంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో విలేకరులపై కక్ష సాధింపు చర్యలతో పాటు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. లేనిపోని నిబంధనల పేరుతో జర్నలిస్టులను కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని, ప్రభుత్వ ఉత్తర్వులు 252 ప్రకారమే అర్హత ఉన్న పత్రికలు మాత్రమే వారి ప్రతినిధులను అక్రిడిటేషన్ల కోసం దరఖాస్తు చేయించారని వారు అన్నారు. ఇలాంటి వారికి సైతం అక్రిడిటేషన్ల ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇప్పటికే మంజూరైన అక్రిడిటేషలను సైతం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. బస్సు పాసులను సైతం అప్రూవ్ చేయకుండా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని వారు వివరించారు. కనీస పరిజ్ఞానం లేకుండా పత్రికలకు ప్రకటనలు జారీ చేయడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తన లోపాలను ఎత్తి చూపిన వారిపై ద్వేషం పెంచుకొని కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని వారు వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు సమీపంలోని అతిపెద్ద జిల్లాకు సమర్థులైన డిపిఆర్ఓ ను నియమిస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రచారం లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాలపై విచారణ జరిపి డిపిఆర్ఓ పై తగిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మెరుగు చంద్రమోహన్, బెలిదే అశోక్ గుప్తా, ముత్యం ముఖేష్ గౌడ్, వాసు కుమార్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో రేషన్ బియ్యం పంపిణీ షురూ...!



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డు లబ్ధి దారులకు పౌరసరఫరాల శాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 1.06 కోట్ల రేషన్ కార్డుదారుల కుటుంబాలకు జులై నెలకు సంబంధించిన ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది.ఈ పథకం ద్వారా రాష్ట్రం లోని సుమారు 3.41 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. ప్రతి నెలా లాగే ఈసారి కూడా ఎలాంటి జాప్యం లేకుండా , లబ్ధిదారులకు సకాలంలో బియ్యాన్ని అందించేందుకు వీలుగా మొత్తం 2.15 లక్షల టన్నుల బియ్యాన్ని ఇప్పటికే అన్ని చౌకధరల దుకాణాలకు పౌర సరఫరాల శాఖ అధికారులు తరలించారు.లబ్ధిదారులకు రేషన్ కోసం ఎదురుచూసే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో పౌరసరఫ రాల శాఖ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా జులై నెలకు అవసరమైన 2.15 లక్షల టన్నుల బఫర్ స్టాక్‌ను గడువు కంటే ముందే గ్రామ , వార్డు స్థాయిలోని రేషన్ దుకాణాలకు విజయవంతం గా చేరవేసింది. దీనివల్ల నెల ప్రారంభమైన మొదటి రోజు నుంచే కార్డుదారులు ఎటువంటి నిరీక్షణ లేకుండా..తమకు కేటాయించిన బియ్యాన్ని ఎలాంటి అవాంతరాలు లేకుండా పొందే అవకాశం ఏర్పడింది. సరుకుల కొరత లేకుండా చూడటమే లక్ష్యంగా అధికారులు ఈ ముందస్తు బఫర్ నిల్వలను ఏర్పాటు చేశారు. గతంలో యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొను గోళ్లు భారీ ఎత్తున జరగడం తో రాష్ట్రంలోని ప్రభుత్వ గోదాముల్లో నిల్వ సామర్థ్యం , స్థల లభ్యత సమస్య తీవ్రంగా మారింది. ఎఫ్.సి.ఐ నిబంధనల ప్రకారం , కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ సమస్యను అధిగమించ డానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న నిర్ణయం తీసు కుంది. మూడు నెలలు ఏప్రిల్ , మే , జూన్ కోటాను ఏకకాలంలో పంపిణీ చేయాలని కేంద్రం సూచించడంతో పౌర సరఫరాల శాఖ ఏప్రిల్ నెలలోనే లబ్ధి దారులకు మూడు నెలల సన్న బియ్యాన్ని ఒకేసారి అందించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన 6.43 లక్షల టన్నుల కోటాలో రికార్డు స్థాయిలో 95 శాతం అంటే 6.08 లక్షల టన్నుల బియ్యాన్ని పంపిణీ చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు అవకతవ కలకు చెక్ పెట్టేందుకు పౌర సరఫరాల శాఖ కఠిన చర్యలు తీసుకుంది. బియ్యం పంపిణీ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి లోపాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా సమర్థంగా నిర్వహించాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం సాయంత్రం ఉన్నత స్థాయి సమీక్ష సమా వేశం నిర్వహించి కీలక మార్గదర్శకాలు జారీ చేయడం జరిగింది.

## రామంతాపూర్ పెద్ద చెరువులో అభివృద్ధి పనులకు 19 కోట్లు మంజూరు

- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి







**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం లోని రామంతాపూర్ చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులకు రూ.19 కోట్లు మంజూరు అతి త్వరలోనే రామంతాపూర్ చిన్న చెరువు, నాచారం పటేల్ కుంట చెరువులలోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానికులతో కలిసి పర్యవేక్షించారు. రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి రూ.19 కోట్ల నిధులను మంజూరు చేయించిన ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు .స్థానికులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి పనులను పర్యవేక్షించి మాట్లాడారు. ఈ పనులతో ఏ ఒక్కరికీ నష్టం వాటిల్లదన్నారు. బతుకమ్మ కొలను, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ , తదితర ఏర్పాట్లను చేయనున్నట్టుగా చెప్పారు.అతి త్వరలోనే మిగతా రెండు చెరువులలోనూ పనులు చేపట్ట నున్నట్టు పరమేశ్వర్ రెడ్డి చెప్పారు ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని చెరువుల అభివృద్ధికి నిధులను మంజూరు చేయించడంతో పాటు పనులు సైతం ప్రారంభం అయినట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నాచారం లోని పటేల్ కుంట చెరువు, రామంతాపూర్ లోని చిన్న చెరువుల అభివృద్ధి, సుందరికరణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారువాటిల్లోనూ అభివృద్ధి పనులను ఇదే తరహాలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ,రామంతాపూర్,వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల సభ్యులకు ఆరోగ్య సేవలందించాలి...

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01** :మహిళా సంఘాల సభ్యులకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా వైద్య అధికారి మనోహర్ , రాష్ట్ర స్థాయి అధికారులు , సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 1,94,493 మంది స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులు ఉన్నారని తెలిపారు. వారందరికీ దశలవారీగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , మూడు నెలల వ్యవధిలో పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మహిళకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో రక్తంలో చక్కెర పరీక్ష , సీరం బిలిరుబిన్ , సీరం క్రియాటినిన్ , బ్లడ్ యూరియా , ఎస్‌జీపీటీ , ఎస్‌జీఓటీ , సీరం ఆల్కలైన్ ఫాస్ఫటేస్ , సీరం టోటల్ ప్రోటీన్ , సీరం అల్బుమిన్ వంటి 10 బయోకెమిస్ట్రీ పరీక్షలు , థైరాయిడ్ పని తీరును అంచనా వేసే టీఎస్‌హెచ్ పరీక్షతో పాటు హీమోగ్లోబిన్ , తెల్ల రక్త కణాల సంఖ్య , ప్లేట్‌లెట్ కౌంట్ , ఎర్ర రక్తకణాల సంఖ్య తదితర 7 హీమ టాలజీ పరీక్షలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. అదనంగా రక్తగ్రూప్ , ఎత్తు , బరువు , బాడీ మాస్ ఇండెక్స్ , రక్తపోటు , వైకల్య నిర్ధారణ , శరీర ఉష్ణోగ్రత , గుండె స్పందన రేటు , శ్వాస రేటు , కంటి పరీక్ష , నోటి పరీక్ష , చర్మం , గోళ్ల పరీక్షలు వంటి 12 స్పోక్ స్థాయి ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా మహిళల్లో వ్యాధు లను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లాలో అందు బాటులో ఉన్న ల్యాబ్ మౌలిక సదుపాయాలు , వైద్య పరికరాలు , మానవ వనరులు , రీ-ఏజెంట్లు మరియు ఇతర అవసర మైన సామగ్రిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను నిబంధనల ప్రకారం భర్తీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యుల ఆరోగ్య పరీక్షలు , నమూనా ల సేకరణ , డేటా నమోదు,ఫాలోఅప్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వ హించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు మేప్మా , మున్సిపల్ శాఖ ,డీఆర్‌డీఏ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పోచంపల్లి , షరాజీపేట్ , బీబీనగర్ ను మాస్టర్ ట్రైనర్ కేంద్రాలుగా గుర్తించి,అక్కడ శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ల ద్వారా మిగిలిన ఆరోగ్య సిబ్బందికి శిక్షణ అందించి కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య స్థితిపై సమగ్ర ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించడంతో పాటు , వ్యాధులను ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ద్వారా మహిళల ఆరోగ్య పరి రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ , డీసీహెచ్‌ఎస్ , ఆర్ఎంఓ లు , వైద్యులు , టీ-హబ్ ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి
తెలుగు డైలీ



# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో ఆంధ్రుల పెత్తనం ఏంటి...?

- యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో ఆంధ్రులకు చోటు ఎలా ఇస్తారు..?
- తెలంగాణ విషయంలో యూటర్న్ తీసుకున్న చిరంజీవి.
- తెలంగాణను ఆంధ్ర వాళ్లకు తాకట్టు పెడుతున్నారా..?
- యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు నుండి ఆంధ్రావాళ్లను తొలగించాలి.
- ఆంధ్రోలోకు పదవులు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటి..?





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01** ఆంధ్ర ప్రదేశ్ తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మోడల్ తరహాలో తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మన నీళు మన నిధులు మన నియామకాలు మనకి కావాలనికొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆంధ్ర పెత్తనం ఉండొద్దన్న సంకల్పం తోనే నాడు తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణలో పని చేస్తున్నటువంటి ఆంధ్రులను వెంటనే తమ రాష్ట్రాలకు పంపించాలన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తిరుమల తిరుపతి యాదగిరిగుట్ట దేవస్థానంలో ఆంధ్రులకు ట్రస్టు బోర్డులో స్థానం కల్పించడం పైన సత్వర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి అయ్యుండి ఆంధ్ర కు తొత్తుగా పనిచేస్తున్నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రా వాళ్లకు తాకట్టు పెట్టాలని ధోరణితోనే ఇలా ప్రవర్తిస్తున్నాడంటూ ప్రతిపక్ష నేతలు తీవ్రస్థాయి లో మండిపడుతున్నారు. నాడు తెలంగాణ విషయంలో అప్పటి ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరంజీవి తెలంగాణ విషయంలో యూటర్న్ తీసుకున్నాడు ఆంధ్రా నుంచి తెలంగాణను వీడితీసే ప్రసక్తే లేదన్న చిరంజీవి భార్యతో పాటు మిగతా ఇద్దరు ఆంధ్రులకు ట్రస్ట్ బోర్డ్ లో అవకాశం కల్పించడం వెనుక ముఖ్యమంత్రి ఆంతర్యం ఏమిటని రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి జిల్లా ఉద్యమాల గడ్డ కు ట్రస్ట్ బోర్డులో అవకాశం కల్పించలేక పోవడంపై ప్రజలు ఆగ్రహ వేషాలకు గురవుతు న్నారనితెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆంధ్రులకు స్థానం కల్పించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ వాళ్లకు కూడా స్థానం కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకోగలరా..?లేదా..?అన్న సందేహం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు నుండి ఆంధ్రావాళ్లను తొలగించి తెలంగాణ వాళ్లకు స్థానం కల్పించాలని లేనియెడల ప్రజా ప్రభుత్వపై దండయాత్రకు సిద్ధమంటూ అసలు సీసలైన తెలంగాణ వాదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రిస్తున్నారు.



ORDER:

In exercise of the powers conferred under Section 96 (1) of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2025 (Act No.11 of 2025), Government hereby constitute the Board for Yadagirigutta Devasthanam with the following Chairman and Members:

| | | |
|---|---|---|
| 1) | Sri.M.Satyanarayana Reddy | Chairman |
| 2) | Sri.Vinod Venkataswamy, MLA | Member |
| 3) | Smt. Konidela Surekha | Member |
| 4) | Smt.Chilappagari Vijayarajam | Member |
| 5) | Sri.Vijayender Tulla | Member |
| 6) | Smt. Pochaboina Eshwaramma Yadav | Member |
| 7) | Sri.Gundu Mallaiah | Member |
| 8) | Smt.Swathi Kantamani | Member |
| 9) | Sri.M.Raghavendar Rao | Member |
| 10) | Dr.Lakshminarayana Naik | Member |
| 11) | The Founder Trustee | Member |
| 12) | Chief Secretary to Government, Government of Telangana | Ex-officio Member |
| 13) | Principal Secretary to Government, Revenue (Endowments) Department, Government of Telangana. | Ex-officio Member |
| 14) | Commissioner, Endowments Department, Telangana, Hyderabad. | Ex-officio Member |
| 15) | The District Collector, Yadadri Bhuvanagiri District | Ex-officio Member |
| 16) | Vice Chairman, Yadagirigutta Temple Development Authority (YTDA) | Ex-officio Member |
| 17) | Executive Officer, Yadagirigutta Devasthanam | Ex-officio Member |
| 18) | The Sthanacharya or Senior-most Pradhana Archaka | Ex-officio Member |

2. The term of the Board, other than Ex-officio Members and Founder Trustee, shall be for a period of two (02) years from the date of appointment or until further orders, whichever is earlier.

3. The Executive Officer, Sri Lakshmi Narasimha Swamy Devasthanam, Yadagirigutta shall take necessary steps to administer the oath of office and secrecy to the Chairman and other nominated members of the Board.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SMT.SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Chairman & Members of the Board through the Commissioner, Endowments Department, Telangana, Hyderabad.
The Executive officer, Yadagirigutta Devasthanam.
The Collector & District Magistrate, Yadadri Bhuvanagiri District.
Copy to:
The OSD to Hon'ble Minister for Environment & Forests, Endowments, Telangana.
The PS to CS / PS to Prl. Secys. to CM / PS to Prl. Secy. GA(Pol)D / PS to Prl. Secy(Endts).

//FORWARDED::BY ORDER//

# విజిబిరాంజీ జీ పథకం రద్దు చేయాలి

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్,
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు



**ప్రజావాణి మిర్యాలగూడ జులై 1** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను విరమించి, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వి.జి.బి--రాంజీ జీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు.వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ కేంద్ర కమిటీల పిలుపు మేరకు సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు మిర్యాలగూడ లో నిరసన కార్యక్రమం నిర్వహించిన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఏడాదికి 100 రోజుల ఉపాధిని సమర్థవంతంగా కల్పించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, కూలీల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రారంభించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతుల మెడకు గుదిబండగా మారుతున్నటువంటి డిస్కం లను కూడా పూర్తిగా ఎత్తివేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, కందుకూరి రమేష్ బాబు, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గాదె పద్మమ్మ, గోవిందరెడ్డి, కన్నెకంటి రామకృష్ణ, కంచి కేశవులు, వసుకుల సూర్యం,దేశిరామ్ నాయక్,గోలి వెంకటరెడ్డి,రవి, ఆశీర్వాదం, చారి,రామారావు, పాషా, సైదులు, వెంకన్న, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీల హక్కులపై కేంద్రం దాడి చేస్తే సహించం

- వీబీజీ--రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి.
- సీఐటీయూ నేత అతిముల మాణిక్





**కొండాపూర్, జూలై 1(ప్రజావాణి):** గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వీబీజీ--రామ్‌జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిముల మాణిక్ డిమాండ్ చేశారు. బుధవారం కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి, పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా అతిముల మాణిక్ మాట్లాడుతూ, 2005లో కేంద్ర యూపీఏ ప్రభుత్వం వామపక్షాల ఒత్తిడి, మద్దతుతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. అప్పటి నుంచి గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.ప్రతి ఉపాధి కూలీకి రోజుకు రూ.600 వేతనం చెల్లించడంతో పాటు ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పనిస్థలాల్లో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.10 లక్షల బీమా, మెడికల్ కిట్లు, అవసరమైన పనిముట్లు అందించాలని కోరారు. వీబీజీ--రామ్‌జీ చట్టం ద్వారా ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి, రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం భారం మోపడం అన్యాయమని విమర్శించారు. ఫోటో క్యాప్చర్ విధానం వల్ల అనేక మంది కూలీలు పనులకు దూరమవుతున్నారని, రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసే విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్, యూనిఫాం సదుపాయాలు కల్పించాలని, విధి నిర్వహణలో మరణిస్తే రూ.10 లక్షల బీమాతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య, సీఐటీయూ మండల నాయకులు బాబురావు, కంపెనీల యూనియన్ నాయకులు శ్రీధర్, పరమేష్, వేణురెడ్డి, గోపాల్, మధు, వెంకయ్య, శారద, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభం

- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం: ఏసీపీ సదానందం





**ప్రజావాణి,మద్దూర్, జూలై 1:** మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సయ్యపల్లి గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హుస్నాబాద్ ఏసీపీ సదానందం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ బి. రమేష్, మద్దూర్ ఎస్ఐ అసిఫ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణ, నేరాల ఛేదనతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, ఇతర నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. నేరాలకు పాల్పడే వ్యక్తులను త్వరితగతిన గుర్తించి చట్టం ముందు నిలబెట్టడంలో సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రజలు పోలీసు శాఖకు సహకరించి తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసు-ప్రజల సమన్వయంతోనే గ్రామాల్లో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కాపాడుకోవచ్చని అన్నారు.కార్యక్రమంలో మండల అధికారులు, పోలీసు అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ భరత్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మారనున్న మంథని రూపురేఖలు -- అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పట్టణం











**మంథని నియోజక వర్గం, జూలై 1, ప్రజావాణి:** మంథని పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. తన తండ్రి, మాజీ అసెంబ్లీ స్పీకర్ డి. శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ మంథనిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నారు.ప్రధాన రహదారి విస్తరణతో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుండగా, ఓడేడు--మంథని రహదారికి రూ.60 కోట్లు, అయ్యగారి చెరువు సుందరీకరణకు రూ.2.1 కోట్లు, 50 పడకల ఆసుపత్రికి రూ.22 కోట్లు, ఇంటిగ్రేటెడ్ వెజ్--నాన్ వెజ్ మార్కెట్‌కు రూ.7 కోట్లు, శ్రీరామ్‌నగర్ వరకు సెంట్రల్ లైటింగ్‌కు రూ.6.71 కోట్లు మంజూరయ్యాయి.అదనంగా వంతెనలు, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాల సుందరీకరణ, బస్టాండ్లు, గెస్ట్ హౌస్, రిక్రియేషన్ క్లబ్, అంబేద్కర్ భవనం, ఏటీసీ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులతో మంథని రూపురేఖలు వమారి, పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# బోనకల్ "కస్తూరిబా గాంధీ" బాలికల విద్యాలయంలో ఆకలి కేకలు...?

- వంట ఆగిపోవడంతో ఆకలితో అలమటించిన విద్యార్థినులు..?



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** మధిర నియోజకవర్గం బోనకల్ స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కె జి బి వి లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. స్కూల్ స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ సక్కుబాయికి, పాఠశాల వంట సిబ్బందికి మధ్య గత కొంతకాలంగా సాగుతున్న అంతర్గత వివాదం కాస్తా ముదిరింది. ఎస్ఓ తీరుపై నిరసనగా వంట సిబ్బంది మంగళవారం విధులకు హాజరుకాకుండా సమ్మెకు దిగారు.

విద్యార్థులకు సకాలంలో అందని అల్పాహారం...!

ఎస్ఓ తీరుపై నిరసనగా సిబ్బంది ఎవరూ వంటగది వైపు రాకపోవడంతో పాఠశాల విద్యార్థినులకు ఉదయం అందాల్సిన అల్పాహారం (టిఫిన్) పూర్తిగా నిలిచిపోయింది. దీంతో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుకుంటున్న 300 మంది విద్యార్థినులు ఉదయం నుంచి ఆకలితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల సమన్వయ లోపం, అంతర్గత పట్టింపుల వల్ల అమాయక పిల్లలు ఆకలితో అలమటిం చాల్సి రావడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్

పాఠశాలలో నెలకొన్న ఈ అస్తవ్యస్త పరిస్థితిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, వివాదాన్ని పరిష్కరించాలని. విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.చదువుకు, ఆరోగ్యానికి భంగం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయంపై సంబంధిత పాఠశాల బాధ్యులను ఫోన్లో సంప్రదించగా స్పందించక పోవటం విశేషం.

# చెర్లపల్లి శ్రీ విజయగణపతి ఆలయం నూతన గృహప్రవేశ మహోత్సవం

- పాల్గొన్న ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** చర్లపల్లిలోని ఇ సి నగర్ పంచాయతన సమేత శ్రీ విజయ గణపతి దేవాలయంలో నూతన నిర్మాణాల గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇ.సి. నగర్, చర్లపల్లిలో పంచాయతన సమేత శ్రీ విజయ గణపతి దేవాలయంలో నూతనంగా నిర్మించిన వంటశాల, భోజనశాల వసతి గృహముల గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న దేవాలయ కమిటీ సభ్యులను అభినందించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో నిర్మించిన ఈ వంటశాల, భోజనశాల, వసతి గృహాలు ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రముఖులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి. సెగ్గం రాజేష్.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో ఈరోజు ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఓటర్ నమోదు చేసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్ ఆధ్వర్యంలో అక్కడి ఓటర్లను ఎస్ ఐ ఆర్ యొక్క విధి విధానాలను వివరించి వారిని చైతన్య పరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు దామోదర్ ఉప సర్పంచ్ అనిల్ వార్డు సభ్యులు బాగే శివశంకర్ సారయ్య రాకేష్ మల్లేష్ రంజితులు పాల్గొన్నారు

## చేనేత సహకార సంఘం భూమిపై హక్కులు కాపాడాలని ఎమ్మార్వోకు వినతిపత్రం



**ప్రజావాణి శాయంపేట :** చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘానికి చెందిన భూమిపై ఎలాంటి అక్రమ జోక్యం, వ్యక్తిగత హక్కుల చెల్లుబాటు ఉండదని పేర్కొంటూ సంఘం సభ్యులు మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో)కు బుధవారం వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, సర్వే నంబర్లు 358/సి/, 355/బి లో ఉన్న మొత్తం 4 ఎకరాల 34 గుంటల భూమి చేనేత సహకార సంఘానికి చెందిన ఉమ్మడి ఆస్తి అని తెలిపారు. ఈ భూమిపై సంఘ సభ్యులందరికీ సమాన హక్కులు ఉన్నాయని, వ్యక్తిగతంగా ఎవరూ హక్కులు చెలాయించే అధికారం లేదని స్పష్టం చేశారు.సంఘ భూమికి సంబంధించిన అన్ని రికార్డులు, సంబంధిత పత్రాలను ఎమ్మార్వోకు సమర్పించిన సభ్యులు, భూమిపై ఎలాంటి అక్రమ లావాదేవీలు, ఆక్రమణలు లేదా బదిలీలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత సహకార సంఘం ఆస్తిని పరిరక్షిస్తూ చట్టబద్ధంగా న్యాయం చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి సహా పలువురు సభ్యులు వినతిపత్రంపై సంతకాలు చేసి రెవెన్యూ అధికారులకు అందజేశారు.

## గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులకు 'ఎక్సలెన్స్ అవార్డ్స్--2026' ప్రదానం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 1:** గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ బుధవారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'ఎక్సలెన్స్ అవార్డ్స్--2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజర్ సుమన్, అసిస్టెంట్ మేనేజర్ వినయ్, లీగల్ అడ్వైజర్ రవీందర్ ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ను శాలువాతో సత్కరించారు.అనంతరం అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయం వారి కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఉన్నత విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీమతి రజని దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## వి బి జీ రామ్ జి బిల్లును వెంటనే రద్దు చేయాలి

- సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఆధ్వర్యంలో



**గరిడేపల్లి ప్రజావాణి జులై 1** గరిడేపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో కి వినతి పత్రము ఉపాధి హామీ పనులను కొనసాగించాలని వి బి జి రాం జి బిల్లును రద్దు చేయాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దోసపాటి భిక్షం మాట్లాడుతూ పేద ప్రజలకి రోజువారి జీవనాధారం కొరకు ఇప్పుడు వామ పక్షాలు పార్లమెంట్లో బలంగా ఉండి కొట్లాడి ఇచ్చిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం క్రమేపీ నిధులు తగ్గిస్తూ నీరు కార్చి పథకాన్ని లేకుండా చేస్తుందని వారు ఆరోపించారు అచ్చేదిన్ పేరుతో పేదవాళ్ళని దూసుకు తినే బిజెపి ప్రభుత్వం రోజులు దగ్గర పడ్డాయని అన్నారు వెంటనే వి.బి. రామ్ జి బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు గతంలో సన్నాసిన్న కారు రైతులకి భూములు లెవెల్ చేసుకొని బావులు తీర్చుకోవటం కోసం వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి మూడు నెలలు పని దినాలు దొరికేవని వీటన్నిటిని నీరుగార్చి కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న ఈ బీజేపీ విధానాలకి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం సుధాకర్ రైతు సంఘం నాయకులు పందిరి వీరారెడ్డి నాగుల్ మీరా చమల్ల శ్రీకాంత్ సైదులు జి కుమారి ఎస్ కే అహ్మద్ బి భద్రమ్మ సుజాత రాఘవరెడ్డి ఎల్ సంతోష్ సిహెచ్ విజయ్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు సైదులు జిలకర పెంటయ్య బేగం రాంబాబు రజియా బేగం

## బెజ్జంకి పీహెచ్సీలో సిబ్బంది కొరత వెంటనే భర్తీ చేయాలి



**బెజ్జంకి, జూలై 1(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రాఆక)లో సిబ్బంది కొరత కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) బెజ్జంకి మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ ఆరోపించారు. ఈ మేరకు పీహెచ్సీ పరిపాలన అధికారి రాజ్కుమార్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, 24 గంటల సేవలు అందించాల్సిన పీహెచ్సీలో అవసరమైన సిబ్బంది లేకపోవడంతో నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదన్నారు. రోగులు గంటల తరబడి ఆస్పత్రిలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో సిబ్బంది కొరత మరింత సమస్యగా మారిందన్నారు. ప్రస్తుతం ఆయుష్ మెడికల్ ఆఫీసర్, ఆయుష్ ఫార్మసిస్టు, ఐదుగురు ఏఎన్ఎంలు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక మెయిల్ ఫార్మసిస్టు, ఒక హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఖాళీలను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో స్థానిక ప్రజలు, రోగులతో కలిసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు బోనగిరి శ్రావణ్ పాల్గొన్నారు.

## ఆయిల్పామ్ సాగు వైపు రైతులు అడుగులు వేయాలి:

- ఆయిల్పామ్ సాగుతో ఎకరాకు రూ.3 లక్షల వరకు ఆదాయం సాధ్యం
- ప్రభుత్వ విప్ విజయరామణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 1:** ఆయిల్పామ్ సాగు ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని, ప్రతి రైతు ఆయిల్పామ్ సాగు వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో నిర్వహించిన ఆయిల్పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, తన 60 ఏళ్ల జీవితంలో ఈ ప్రాంతం నీటి కోసం పడిన ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ఎస్ఆర్ఎస్పీ డి-83, డి-86 కాలువల రాకతో ఈ ప్రాంత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అత్యధికంగా 1.20 నుంచి 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు పెద్దపల్లి నియోజకవర్గంలోనే ఉందన్నారు. డి-86 కింద 87 వేల ఎకరాలు, డి-83 కింద 35 వేల ఎకరాల ఆయకట్టు ఉందని వివరించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న పంటల దిగుబడులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. ఈ సీజన్లో 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 27 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే చెల్లింపులు అందుతున్నాయని పేర్కొన్నారు.వ్యవసాయంలో సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని సూచించిన ఆయన, యూరియా బుకింగ్ యాప్ను తొలిసారిగా పెద్దపల్లి జిల్లాలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయగా, ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా ఇదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గి, భవిష్యత్తులో దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు గుర్తించాలని సూచించారు. వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, తెలంగాణ రాష్ట్రం ఆయిల్పామ్ సాగులో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.ప్రభుత్వం తక్కువ ధరకు ఆయిల్పామ్ మొక్కలను అందజేస్తోందని, నాలుగేళ్ల తర్వాత ఎకరాకు సుమారు రూ.3 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆ నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకునే వీలుందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆయిల్పామ్ సాగును విస్తరించాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ ఏడాది సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో పండే పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, శివపల్లి గ్రామంలో ఒకేసారి 120 ఎకరాల్లో ఆయిల్పామ్ మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. దీనిని చూసి మరింత మంది రైతులు ఆయిల్పామ్ సాగు వైపు ఆకర్షితులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.గత రెండేళ్లుగా జిల్లాలో ఆయిల్పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతోందని, శ్రీరాంపూర్ మండలంలో కొత్త ఆయిల్పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అవుతోందన్నారు. ప్రస్తుతం ఆయిల్పామ్ ధర టన్నుకు రూ.23 వేల వరకు ఉండటంతో రైతులకు మరింత ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు.చిన్న, సన్నకారు రైతులు, ఒంటరి మహిళా రైతులు ఆయిల్పామ్ సాగు చేపడితే మొక్కల నాటకం, డ్రిప్ ఏర్పాటు వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అవసరమైతే బోర్లు, విద్యుత్ కనెక్షన్లు కూడా కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రాంతంలో మరో 50 ఎకరాల్లో ఆయిల్పామ్ సాగు విస్తరిస్తే కొత్త రహదారి మంజూరుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, శ్రీరాంపూర్ ఆయిల్పామ్ ఫ్యాక్టరీ ఎండీ శ్యామ్, ప్రజాప్రతినిధులు,వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

- పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి
- పేదల పొట్ట కొడితే దేశవ్యాప్త ఉద్యమం
- సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు



**ప్రజావాణి జూలై 1** .పుల్కల్ ప్రతినిధి ఉపాధి పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు చౌటకూరు మండలంలోని శివంపేటలో నిరసన కార్యక్రమం చేసి కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ రోజు నుండి ఉపాధి హామీ పథకం పేరుతో కొనసాగుతున్న చట్టాన్ని మార్చి వీబీజీ రాంజీ చట్టాన్ని అమలు చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా పేదలు రెక్కాడితే గాని డొక్కాడని వంటి అనేకమందికి ఉపాధి హామీ వచ్చిన తర్వాత పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు కేంద్రం 90% నిధులు రాష్ట్రం 10% నిధులు సంవత్సరానికి వందరోజుల పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు వేసవి అలవెన్స్ నిరుద్యోగ భృతి వంటి మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం అమలు చేసేది అన్నారు వీటిని రద్దు చేస్తూ జూలై 1 నుండి కేంద్ర ప్రభుత్వం కేంద్రం వాటా 60 శాతం రాష్ట్రం వాటా 40% అనే నిబంధన సమ్మర్ అలవెన్స్ ఇవ్వద్దని నిరుద్యోగ భృతి రాష్ట్ర పరిధిలో ఉంటుందని చెప్పడం అంటే పేదలకు ఉపాధిని దూరం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికే ముఖ ఆధారిత రెండు పూటల హాజరు వలన సాంకేతిక కారణాల ఏర్పడి అప్లోడ్ కాకపోవడంతో గంటల తరబడి ఫోటోల కోసం వెయిట్ చూడడం వలన కూలీలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ ఫోటోల సిస్టన్ని రద్దు చేయాలని కూలీలకు పనిముట్లు ఇవ్వాలని పని ప్రదేశాల్లో మంచినీళ్లు టెంటు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని 15 రోజులు చేసిన పనికి కూలి డబ్బులు చెల్లించాలని, బడ్జెట్లో ఉపాదానికి ఎక్కువ నిధులు కేటాయించి పేదలందరికీ పనులు కొనసాగించాలని విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నీరుగార్చడానికి అనేక పద్ధతుల్లో కొత్త చట్టాలు చేస్తూ అన్నం పెట్టే ఉపాధిని దూరం చేస్తే దేశ వ్యాప్త ఉద్యమం తప్పదని కేంద్ర ప్రభుత్వానికి కూలీల సత్తా ఏంటో తప్పకుండా రాబోయే కాలంలో ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం విట్టల్ మల్లారెడ్డి సురేష్ మహేష్ సువర్ణ లక్ష్మి మైపాల్ నరేష్ సత్యనారాయణ రాములు తదితరులు పాల్గొన్నారు




## అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి





**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** ఇండ్ల స్థలాలు లేక ఇండ్లు నిర్మించుకోలేని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోజున సిపిఐ నాయకులు చిగురుమామిడి మండల డిప్యూటీ తహశీల్దార్కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు ఆర్థికంగా వెనుకబడిన ఓసీ వర్గాలకు చెందిన అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అనేక గ్రామాల్లో స్వంత స్థలాలు లేకపోవడం,ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల కుటుంబాలు ఉమ్మడి ఇళ్లలో చిన్న చిన్న గదుల్లో జీవనం కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులు గుర్తించి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలుగా కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి మొదటి దశలో కొంతమందికి లబ్ధి చేకూర్చినా, ఇంకా అనేక మంది అర్హులు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఎల్--1, ఎల్--2, ఎల్--3 కేటగిరీల కారణంగా కొందరు అర్హులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. అందువల్ల ప్రభుత్వం మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి నిజమైన అర్హులను గుర్తించాలని కోరారు.ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో సొంత ఇంటిని నిర్మించుకుని గౌరవప్రదమైన జీవనం గడపాలనే ఆశతో అనేక కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు. తక్షణమే అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, లేకపోతే అర్హులందరినీ సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి, బోయిని వల్లభాయ్ పటేల్, మావురపు రాజు, మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్, మండల కౌన్సిల్ సభ్యులు గోలీ బాపు రెడ్డి, ఎం.డి. ఉస్మాన్ పాషా, ఎలగందుల రాజు, మొగిలి ఓదెలు, తమ్మిశెట్టి రవీందర్, రాకం అంజవ్వ, అందె తిరుపతి, మహంకాళి రాములు, తాళ్లపెల్లి చంద్రయ్య, అనువోజు జనార్ధన్, కయ్యం వీరయ్య, చెంచల రవి, బద్దం కొమురెల్లా రెడ్డి, నాయిని సురేష్, పీచు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి,జూలై 1(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారురాలు గుంటి విజయ (భర్త ఓదెయ్య కు మంజూరైన ఇంటి నిర్మాణ పనులకు బుధవారం వాస్తు పండితులతో కలిసి ముగ్గు వేసే కార్యక్రమం నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.తోటపల్లి గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకొని ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, బైరి సంతోష్, ఒంటెల సంపత్ రెడ్డి, రావుల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల ఐలేష్, బోయినిపల్లి చెందర్ రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రికుంట వద్ద గల సాగర్ ఎడమ కాలువపై వెంటనే బ్రిడ్జిని నిర్మించి ప్రయాణికుల కష్టాలను తీర్చాలి

- సిపిఐ డిమాండ్
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**గరిడేపల్లి ప్రజావాణి జులై 1** నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ పై మర్రికుంట వద్ద ఆనాటి అవసరాలకు తగ్గట్టుగా బ్రిడ్జిని నిర్మించారని ఆ బ్రిడ్జిపై నేడు ప్రయాణించడానికి ప్రయాణికులు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వెంటనే ప్రభుత్వం నేటి అవసరాలకు తగ్గట్టుగా పెద్ద బ్రిడ్జిని నిర్మించి ప్రయాణికుల కష్టాలను తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఈ రోజు సాగర్ కెనాల్ పై గల బ్రిడ్జి వద్ద రాష్ట్ర రోకో నిర్వహించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇరుకు వంతెన కారణంగా దశాబ్దాల కాలంగా ప్రయాణికులు ప్రయాణించడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఒక వాహనం మాత్రమే వెళ్లే విదంగా ఇరుకు బ్రిడ్జి వున్నదని, ఒక వాహనం వెళ్తే ఎదురుగా మళ్లీ ఒక వాహనం రావడం కుదరదని,చిన్న బండి కూడా వచ్చే పరిస్థితి లేదని ఈ ఇరుకు వంతెన పై ప్రయాణించి అనేకమంది క్షతగాత్రులయ్యారని, ప్రమాదవశాత్తు కొంతమంది మరణించడం కూడా జరిగిందని అయినా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం రాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.అధికారం లోకి వచ్చిన అన్ని ప్రభుత్వాలు పాలకులు కూడా మేము ప్రజల కోసమే పని చేస్తున్నామని చెప్పడం తప్ప ఆచరణలో అదే రుజువు కావడం లేదని ఆయన అన్నారు.గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారు నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని,ఈ బ్రిడ్జిని నిర్మించటం వారికి చాలా చిన్న విషయమని, మరియు వారు ప్రస్తుతం నీటిపారుదల శాఖ మంత్రిగా కూడా ఉన్నందున వారి నియోజకవర్గంలోనే ఈ ఇరుకు వంతెన ఉన్నందున ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే కొత్త బ్రిడ్జిని నిర్మించి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయు సీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ త్రిపురం సుధాకర్ రెడ్డి,ఆకుల శ్రీను,అంబటి గోవిందరెడ్డి,పంగా ఈదయ్య, యాట సైదులు, నందిపాటి కరుణాకర్, నందిపాటి చిన్న కాశయ్య,చింతకాయల కొండలు,తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై వీధిలైట్లు లేక ప్రజలకు ఇబ్బందులు



**మన ప్రజావాణి.మంథని ప్రతినిధి.** మంతిని మండలం చిల్లపల్లి దుబ్బ పల్లి గ్రామాల మధ్య రోడ్డుపై వీధిలైట్లు లేక సాయంకాలం అయితే చాలు మహిళలు రోడ్డుపై నడవాలంటే చాలా భయపడుతున్నారని అంటున్నారు అసలే చైన్ స్నాపర్లు ఎక్కువ అవ్వడంతో మహిళలు భయపడుతున్నారు చీకటి కారణంగా మహిళలు చాలా ఇబ్బందుల గురవుతున్నారు వీధి దీపాల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి నెలకొందని అంటున్నారు ఈ విషయమై చిల్లపల్లి సర్పంచ్ దుబ్బపల్లి సర్పంచులను వివరణ అడగగా రెండు గ్రామాల ప్రజల కోసం వారి మంచి కోసం మేము రెండు గ్రామాల మధ్య కరెంటు ఫోల్స్ వేసి రోడ్డుపై చీకటి లేకుండా ముఖ్యంగా మహిళలకు బాటసారులకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు

# గుండాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...

- పోలీస్ స్టేషన్ పనితీరు.. రికార్డుల పరిశీలన.
- పెండింగ్ కేసుల పురోగతిపై ఆరా.









**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ బుధవారం రోజు గుండాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి , పోలీస్ స్టేషన్ పనితీరు , రికార్డుల నిర్వహణ , పెండింగ్ కేసుల పురోగతి తదితర అంశా లను సమగ్రంగా పరి శీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ జనరల్ డైరీ , ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు , నేరాల రికార్డులు , ఆస్తుల రిజిస్టర్లు , పెండింగ్ కేసుల వివరాలు , దర్యాప్తు పురోగతి , స్టేషన్ పరిపాలనా విధానాలను సమీక్షించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి , పెండింగ్ కేసులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణ , రిసెప్షన్ , లాక్అప్ , బ్యారక్స్ , సీసీటీవీ వ్యవస్థ , పరిశుభ్రతను పరిశీలించి , స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరి శుభ్రంగా , క్రమబద్ధంగా నిర్వహించాల ని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ , ప్రజల ఫిర్యాదుల పై వెంటనే స్పందించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని , ప్రజా స్నేహ పూర్వక పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నేరాల నియంత్రణ , శాంతి భద్రతల పరిరక్షణ , రాత్రి పహారా నిర్వహణ , మాదక ద్రవ్యాల నిర్మూలన చర్యలను మరింత సమర్థ వంతంగా అమలు చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణ , నిజాయితీ , అంకిత భావంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఈ తనిఖీలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ , గుండాల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ శోభన్ బాబు , పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై01:**పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పరిగి నియోజకవర్గం మరియు వికారాబాద్ జిల్లా ప్రజలందరూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని,ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ఆలయ వ్యవస్థాపకులు,శాశ్వత చైర్మన్ పాలాది శ్రీనివాస్ గుప్తా మరియు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.5,000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

- రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ముట్టడి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజవాణి )**రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి నాయకత్వంలో ఈరోజు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5,000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సెక్రటేరియట్‌కు వెళ్లగా పోలీసులు అడ్డుకుని నిర్బంధిశీచి అక్కడినుండి నాంపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఎన్నో సంవత్సరాలు గా ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ఇప్పటికీ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం, పేద రెడ్డి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందకపోవడం బాధాకరం.మా డిమాండ్లు వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. రూ.5,000 కోట్ల నిధులు కేటాయించాలని మాధవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద రెడ్డి కుటుంబాలకు సబ్సిడీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారుఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్తాపక సభ్యులు నీరుడు దయాకర్ రెడ్డి రెడ్డి జాగృతి జాతీయ అధ్యక్షులు యడ్ల ఉప్పల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోరెడ్డి కవితా రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు ఇలిటం నితీష్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవుడి నర్సింహా రెడ్డి, కందాడి రాజిరెడ్డి, ముద్ద గోని శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దామరపెల్లి జగ్గారెడ్డి,చుక్కమేట్ హరీశ్వర్ రెడ్డి పన్నాల సైదిరెడ్డి గూడూరు అంజి రెడ్డి ,ఎలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి నరేడ్ల నరేందర్ రెడ్డి రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ కొండా నవనీత రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తనూజ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు చిలుముల రజిత రెడ్డి, తనుజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విబిజిరాంజీ పద్ధతి వద్దు..పాత పద్ధతే ముద్దు

- వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘాల డిమాండ్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడుతూ గ్రామీణ పేదలకు , వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ తమ కుటుంబాల పోషణకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి తీసుకు వచ్చిన విబిజిరామ్ జీ చట్టాన్ని అమలు చేయ కుండా పాత చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ , సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం , తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం రోజు నుండి అమలు చేస్తున్న విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయ కుండా పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు , పేదలు ,అన్ని ప్రజా సంఘాలు , రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నా ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. నాడు దేశవ్యాప్తంగా అనేక సంఘాల పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలు వారి కుటుంబాల పోషణకు ఉపాధి కల్పించిందని తెలిపారు. కరోనా కష్ట కాలంలో ఈ చట్టం గ్రామీణ పేదలను ఆదుకున్న పరిస్థితి మనందరికీ తెలిసినదే పని అన్నారు. 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త జీవోలు తెస్తూ ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ కూలీలకు సరైన పని కల్పించ కుండ , డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతూ వస్తున్నదని తెలిపారు. గ్రామీణ కార్మికులకు హక్కుగా ఉన్న చట్టాన్ని ఎత్తివేయడానికి నాడు దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి గ్రామ స్వరాజ్యాలు ఏర్పడాలని , గ్రామీణ పేదలు అభివృద్ధి చెందాలని తన జీవితాంతం కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీని అవమాన పరుస్తూ వారి పేరుతో ఉన్న చట్టాన్ని రద్దుచేసి విబి-జి రామ్ జీ చట్టాన్ని తెచ్చారని విమర్శించారు. 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నామని ప్రచారం చేస్తున్నారు కానీ పనులకు తగ్గ నిధులు కేటాయింపులు లేకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుండి తప్పు కున్నదని అన్నారు. గతం లో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ,10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తే ఇప్పుడు నూతన చట్టంలో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం , 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేశారని , వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజులు పని బందు చేయాలని కొత్త చట్టంలో కొత్త రూల్స్ తెచ్చారు , కనీస వేతనాల గురించి కొత్త చట్టంలో పేర్కొనగా పోగా ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ప్రతి కార్మికుడి , కార్మికురాలు ఫోటో తీసి ఆన్లైన్ లో అప్లోడ్ అయితేనే వేతనాలు చెల్లిస్తామని నిర్ణయం చేశారని గతంలో కూలీలకు పనిని గ్రామపంచాయతీలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసే అవకాశం ఉంటే నూతన చట్టంలో దీనిని కూడా రద్దు చేశారని కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికీ ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తామని కూడా నూతన చట్టంలో తెలిపారని ఈ నూతన చట్టం అమలు అయితే ఉపాధి హామీలో కీలకంగా పనిచేస్తున్న మెట్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు , మిగతా సిబ్బంది ఉద్యోగాలు పోయే ప్రమాదం ఏర్పడినదని కూలీలు కూడా పని కోల్పోయే పరిస్థితి ఏర్పడి మళ్ళీ వలస బాట పట్టే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా గ్రామీణ పేదలకు,వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న ఉద్యోగులకు పని లేకుండా చేస్తున్న నూతన విబి-జి రామ్ జీ చట్టాన్ని అమలు చేయ కుండా గత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు , కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు , జియంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి , సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకుంటాం ఫారెస్ట్ సి సి ఎఫ్ చలపతిరావు. తెలిపారు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు జూలై 1 (ప్రజావాణి )** చెంచు గిరిజన సమస్యల పరిష్కరిస్తాము కోసం ఆంధ్రప్రదేశ్ అడవి శాఖ ఫారెస్ట్ సీసీఎఫ్ నాగేశ్వరరావు కలిసిన కొమరం భీమ్ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు పై ఆశీర్వాదం శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ గుండ్ల గంగమ్మ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది శ్రీశైలం నియోజకవర్గం లో. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ. మంగళవారం. మంగళగిరిలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్ ఆఫీస్ నందు ఫారెస్ట్ సి సి ఎఫ్ నాగేశ్వరరావు శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ శ్రీమతి గుండ్ల గంగమ్మ ఆయన కలిసి వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ మా ఆదివాసి చెంచు గిరిజన యువతి యువకులకు ఫారెస్ట్ రేంజ్ లో ఉద్యోగ ఉపాధి కల్పించాలని. అదేవిధంగా శ్రీశైల పుణ్యక్షేత్రం పరిధిలో మాలో కొంతమంది చెంచులకి వనమూలికల వ్యాపారం చేసుకునేందుకు షాపులు కేటాయించాలని. మాకు చెంచు గిరిజనులకు యువకులకు ఇచ్చిన ఉద్యోగాలను ఇతరులకు ఇస్తున్నారని. ఎవరికి పలుకుబడి ఉంటే వారికి ఫారెస్ట్ లో ఉద్యోగాలు ఇచ్చేస్తున్నారు అని వారికీ తెలిపారు సమస్యలపై స్పందించిన ఆయన ఈ విషయాలపై విచారణ చేపడతానని అధికారులతో మాట్లాడుతానని కచ్చితంగా ఇప్పటికే రైజర్ ఆఫీసర్లు అందరికీ చెంచులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినా తరువాతే ఇతరులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని అధికారులకు తెలియజేస్తానని ఈ విషయాల మీద అధికారులతో మాట్లాడతానని మీకు తగిన న్యాయం చేకూరుస్తానని కచ్చితంగా అర్హత ఉన్న ప్రతి చెంచులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఆయన తెలిపారు ఆయన కలిసిన వారిలో మధుర మీనాక్షి సాంబశివుడు. ఘంసాని శీను నారాయణ. కామేశ్వరి పార్వతి తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లా కేంద్రంలో మరియు జిల్లాలో రోడ్లు వెంటనే బాగు చేయాలి..

- ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రి,&అధికారులు వెంటనే రాజీనామా చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్







**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా జూలై 01:**జిల్లా కేంద్రంలో,జిల్లాలోని 20 మండలాలలో రోడ్లు బాగు చేయాలని బాబు జగ్జీవన్ చౌరస్తాలో గుంతల మయమైన రోడ్ల వద్ద ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో రోడ్లు అద్వానంగా ఉన్నవి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ జిల్లా కేంద్రంలో కానీ జిల్లాలో 20 మండలాలలో రోడ్లు ఎక్కడికి అక్కడ గుంతల మయం అయినాయి అధికారులు ఎమ్మెల్యేలు ఎంపీలు అదే రోడ్లపై ఏసీలలో కారులలో పోతా ఉన్నారు.తప్ప ప్రజలు పడుతున్న ప్రయాణికులు పడుతున్న కష్టాలు ఎమ్మెల్యేలకు స్పీకర్కు ముఖ్యమంత్రికి కళ్ళు కనబడటం లేదు,తక్షణమే ఈ పాలకులు మీ మత్తు పరిపాలన వదిలి ప్రజలకు ఇచ్చిన హామీలు రోడ్లు బాగు చేయాలి.నాయకులు అధికారులు ఇదే రోడ్లమీద తిరుగుతున్నారు. తప్ప రోడ్లు బాగా చేయడం లేదు"పనులు చెయ్యని ఎమ్మెల్యేలు ఎంపీలు ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే రాజీనామా చేయాలని"భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల కమిటీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల బాధలు చూడకుండా ప్రజలను మరిచి కాంట్రాక్టర్స్ వ్యాపారవేత్తల కోసం పనిచేస్తున్న ఈ పరిపాలన వదిలి ప్రజాపలన వైపు పయనించాలని సిపిఎం గా కోరుతున్నాం వికారాబాద్ జిల్లాలో జిల్లా కేంద్రంలో రోడ్లు బాగు చేయనిచో 5తేదీన నుండి బిజెర్ చౌరస్తాలో నిరాహార దీక్షలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సుదర్శన్ సత్యనారాయణ గోపాల్ రెడ్డి,మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు జంగయ్య సంఘం జిల్లా నాయకులు,శ్రీను నాయక్ కెవిపిఎస్ రైతు సంఘం నాయకులు,వెంకట్ రాములు,గౌస్ హరికృష్ణ,వెంకటేష్.బాలరాజు యాదయ్య,దశరథ్ మా అమ్మ చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బడులోద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు....

- ప్రభుత్వ బడులో చేర్పించండి...ఉచిత బోధన పొందండి.
- బిఆర్ఎస్ నాయకులు గుండు ముత్తయ్య గౌడ్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ఉచిత బోధన , ఇతరత్రా పథకాలు పొందాలని బిఆర్ఎస్ నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదాసీదా మధ్యతరగతి తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై ప్రైవేటు బడుల బాటపడితే అప్పుల పాలవుతారని సూచించారు. కాయ కష్టం చేసి ప్రైవేటు బడులలో పెట్టుబడులు పెట్టే కంటే ప్రభుత్వ బరువులలో తమ పిల్లల్ని చదివించి పిల్లల బావి భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోగలరని మధ్యతరగతి తల్లి దండ్రులకు ముత్తయ్య గౌడ్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా లభిస్తుందని అలాగే మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు.

# గాగిల్లాపూర్‌లో మినీ వాటర్ ట్యాంక్ ప్రారంబించిన

- మార్కెట్ కమిటీ చేర్మెన్ పులి క్రిష్ణ



**బెజ్జంకి, జూలై 1 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని ఒకటో వార్డులో నూతనంగా నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్‌ను బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పులి కృష్ణ మాట్లాడుతూ, గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. సర్పంచ్ ఎర్రల జానకి రాజు చొరవతో ఒకటో వార్డులో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తై ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. దీంతో వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయని, భవిష్యత్తులో గాగిల్లాపూర్ గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. సర్పంచ్ ఎర్రల జానకి రాజు మాట్లాడుతూ, ఒకటో వార్డు ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ సహకారంతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం సాధ్యమైందని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా పంచాయతీ తరఫున చర్యలు తీసుకుంటామని చెప్పారు. ట్యాంక్ నిర్మాణానికి సహకరించిన చైర్మన్‌తో పాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు బండి పెల్లి రమేష్, చింతలపల్లి లతా కొండల్ రెడ్డి, బొమ్మరవేణి వాసవి వెంకటేష్, సొల్లు బాలయ్య, న్యాలం శారద శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గర్రెపల్లి అంజయ్య, బొమ్మరవేణి సంతోష్, కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పలాస సర్కార్ ఆసుపత్రుల్లో కార్యక్రమం జరిగింది..

- జిల్లా స్థాయి న్యాయ సేవా సంస్థలు ఆదేశాలు మేరకు జాతీయ డాక్టర్ దినోత్సవం కార్యక్రమం చేశారు.



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలపై బుధవారం సామాజిక ఆసుపత్రి పలాస నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి ఎం ఎస్. అనిల్ రాజు, కే లోకేశ్వరరావు పాల్గొని వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు. ప్రజల ప్రాణాలను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తున్న వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ వారి టోల్ ఫ్రీ నెంబర్ 15100, అదేవిధంగా వెబ్సైట్ వివరాలతో కూడిన పత్రికలను మరియు ఉచిత న్యాయ సేవలు బ్యానర్ను ను డాక్టర్స్ తో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ పాపి నాయుడు, డాక్టర్ ఏవీఎం సుశీల, డాక్టర్ ,కే మనోహర్, డాక్టర్ , బి.ఎన్.ఎస్ ఋషి, డాక్టర్. డీ జోత్స్న, డాక్టర్ . బి వినోద్ కుమార్, హెడ్ నర్స్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ మేరకు రైతులకు రూ.15,000 రైతు భరోసా కౌలు రైతులకు రూ.15,000 కౌలు భరోసా ఇవ్వాలి

- వ్యవసాయ కూలీలకు రూ.12,000 కూలీ భరోసా నిధులను వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి
- చెల్పూరి రాము తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



**జమ్మికుంట జూలై 1 (ప్రజావాణి)** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.15,000 రైతు భరోసా కౌలు రైతులకు రూ.15,000 కౌలు భరోసా వ్యవసాయ కూలీలకు రూ.12,000 కూలీ భరోసా నిధులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెరుగుతున్న సాగు ఖర్చులు ఎరువులు విత్తనాలు పురుగుమందుల ధరల పెరుగుదలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భూమి లేక కౌలుకు సాగు చేస్తున్న కౌలు రైతులు వ్యవసాయ పనులపైనే ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని పేర్కొన్నారుప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి అర్హులైన రైతులకు రూ.15,000 రైతు భరోసా కౌలు రైతులకు రూ.15,000 కౌలు భరోసా వ్యవసాయ కూలీలకు రూ.12,000 కూలీ భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారుఅదేవిధంగా రైతులకు పంటల వారీగా గిట్టుబాటు ధరలు కల్పించడం సకాలంలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచడం వ్యవసాయ రంగానికి అవసరమైన అన్ని రకాల సబ్సిడీలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగిస్తే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు కౌలు రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెల్పూరి రాము హెచ్చరించారు రైతాంగం హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రైతు సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు

# వాహన కొనుగోలుదారులకు పారదర్శక సేవలు అందించాలి

- రవాణా శాఖ -- వాహన డీలర్ల సమన్వయ సమావేశంలో అధికారుల సూచనలు
- రిజిస్ట్రేషన్ రుసుముల వివరాలను షోరూమ్‌లలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశం





**తిరుపతి, జూలై 1 (ప్రజావాణి):** వాహన కొనుగోలు చేసే ప్రతి వినియోగదారునికి పారదర్శకమైన, నమ్మకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో తిరుపతి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం అన్ని రకాల మోటారు వాహన డీలర్లతో అవగాహన మరియు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనం కొనుగోలు చేసే కస్టమర్‌కు తొలి సేవా కేంద్రం డీలర్‌షిప్ కావడంతో ప్రతి డీలర్ మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ప్రభుత్వ రుసుములు, పన్నులు, సేవా చార్జీలు తదితర వివరాలను షోరూమ్‌లలో అందరికీ కనిపించే విధంగా స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకు మించి ఎటువంటి అదనపు చార్జీలు వసూలు చేయరాదని స్పష్టం చేసిన ఆయన, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారుల్లో అవగాహన పెంచేందుకు ఫ్యాన్సీ రిజిస్ట్రేషన్ నంబర్ల కేటాయింపు విధానం, వాటికి సంబంధించిన నిబంధనలు ముందుగానే వివరించాలని సూచించారు. కస్టమర్లకు వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ, అవసరమైన పత్రాలు, చెల్లించాల్సిన రుసుములు వంటి అంశాలపై పూర్తి సమాచారాన్ని అందించి ప్రతి లావాదేవీలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. మోటార్ వాహన తనిఖీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రవాణా శాఖ ప్రజలకు అవినీతిరహిత, జవాబుదారీతనం కలిగిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ లక్ష్య సాధనలో డీలర్ల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవసరమైన అనుమతి పత్రాలు మాత్రమే పొందుపరచాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న వాహన డీలర్లు రవాణా శాఖ సూచనలను పాటిస్తూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, పరిపాలన అధికారులు విజయ్ కుమార్, విజయ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

# ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల రాజేందర్‌కు ఘన సన్మానం

- బీసీల అభ్యున్నతికి ఆకుల రాజేందర్ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించిన
- మున్నూరు కాపు జర్నలిస్టుల పోరం నాయకులు



**జమ్మికుంట జూలై 1 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల రాజేందర్‌ను జమ్మికుంట మండల మున్నూరు కాపు జర్నలిస్టులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఎబూషి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆకుల రాజేందర్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడని అన్నారు. బీసీ వర్గాల సమస్యలను నిరంతరం ప్రస్తావిస్తూ వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న ఆయనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు రావడం సంతోషకరమని పేర్కొన్నారు ఈ పదవిలో ఆయన మరింత సమర్థవంతంగా పనిచేసి జిల్లాలోని బీసీ వర్గాల అభివృద్ధికి కృషిచేయాలని ఆకాంక్షించారు మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం జిల్లా నాయకులు పంతాటి రవీందర్ మాట్లాడుతూ ఆకుల రాజేందర్ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ప్రజల మధ్య పని చేస్తూ ఈ స్థాయికి ఎదిగారని తెలిపారు. పార్టీ ఆయనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బీసీల సంక్షేమం యువత అభివృద్ధి సామాజిక న్యాయం కోసం మరింతగా శ్రమిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లాలో బీసీలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలనిసూచించారుసన్మానానికి స్పందించిన ఆకుల రాజేందర్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వర్గాల అభ్యున్నతి హక్కుల పరిరక్షణ యువతకు అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు మున్నూరు కాపు జర్నలిస్టులు అందించిన ఈ సన్మానం తనకు మరింత బాధ్యతను పెంచిందని ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టులు ఎబూషి శ్రీనివాస్ పంతాటి రవీందర్ దాట్ల శ్రీనివాస్ కోలకాని రాజేందర్ ఎబూషి సంపత్ తదితరులు పాల్గొని ఆకుల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా హెల్త్ ఛార్టుల ప్రదర్శన

- సృజన్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో ఆరోగ్య అవగాహన చిత్రాలు.
- 120 ఆరోగ్య ఛార్టులతో ఆకట్టుకున్న డా. కందేపి రాణీప్రసాద్.
- ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్యాధికారి.





**సిరిసిల్ల/ప్రజావాణి** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సృజన్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో వ్యాధులు, ఆరోగ్య అవగాహనకు సంబంధించిన హెల్త్ ఛార్టుల ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎంహెచ్‌వో డా. ఆల్ఫ్రెడ్ ఏంజెల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను సందర్శించారు. ప్రముఖ బాల సాహితీవేత్త, సైన్స్ రచయిత్రి, చిత్రకారిణి డా. కందేపి రాణీప్రసాద్ స్వయంగా రూపొందించిన 120 ఆరోగ్య అవగాహన ఛార్టులను చిత్రాలతో సహా ప్రదర్శించారు. వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ అంశాలను కథలు, కవితలు, వ్యాసాలు, పొడుపుకథలు, నాటికల రూపంలో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం డాక్టర్ దే సందర్భంగా పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. ఆల్ఫ్రెడ్ ఏంజెల్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులు, పిల్లలు ఈ చిత్రాలను చూసి వ్యాధులపై అవగాహన పెంచుకుని సరైన సమయంలో వైద్యులను సంప్రదించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని ప్రశంసించారు.

అతిథి డీఐఓ డా. సంపత్ కుమార్ మాట్లాడుతూ

ఈ హెల్త్ ఛార్టులు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, వాటిని పుస్తక రూపంలో ప్రచురిస్తే మరింత మందికి చేరువవుతాయని సూచించారు. డా. కందేపి రాణీప్రసాద్ మాట్లాడుతూ...పిల్లలు, తల్లులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ చిత్రాలను రూపొందించానని తెలిపారు. వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించిన చిత్రాల రూపకల్పనతో ఇప్పటికే పది వరల్డ్ రికార్డులు సాధించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డా. కందేపి ప్రసాదరావు, కె. సృజన్ సింధూర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు.

- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.
- 80 ఏళ్ల నాటి స్తంభాలు పగుళ్లతో ఊగిసలాడుతున్నాయి.
- 3 ఫేజ్ లైన్ లేక ప్రజలకు ఇబ్బందులు.. తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి.





**కొండాపూర్ జూలై 01(ప్రజావాణి):** మండలంలోనిమల్కాపూర్ గ్రామంలో 4, 12 వార్డుల పరిధిలో బస్ స్టాప్ మెయిన్ రోడ్డు నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ పాత స్తంభాలకు పగుళ్లు ఏర్పడి, ప్రస్తుతం వర్షాకాలంలో వీస్తున్న గాలులకు ఊగిసలాడుతున్నాయని తెలిపారు. గ్రామంలో ఇప్పటికీ 4,12 వార్డులలో 3 ఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాత స్తంభాల పరిస్థితి గురించి పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతానికి కొత్త స్తంభాలు మంజూరైనప్పటికీ వాటిని ఇతర ప్రాంతాలకు తరలించారని, దీంతో తమ సమస్య యథాతథంగా కొనసాగుతోందని ప్రజలు వాపోతున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోననే భయంతో ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ వైర్లు చాలా కిందికి వంగి ఉండటంతో గ్రామంలోకి వచ్చే ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు సైతం భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు. వివిధ గ్రామాల నుంచి రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను బస్సుల పైభాగంలో ఉంచి మార్కెట్‌కు తరలించే సమయంలో విద్యుత్ వైర్లు అడ్డంకిగా మారి ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఆరోపించిన గ్రామస్తులు, ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా వెంటనే కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, 3 ఫేజ్ లైన్ కల్పించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు పెద్దపల్లిలో ఘన స్వాగతం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 1:**మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తున్న సందర్భంగా కరీంనగర్--పెద్దపల్లి మార్గంలో ప్రయాణిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్వాగత కార్యక్రమంలో వందలాది మంది పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.హరీష్ రావుకు పూలమాలలు, శాలువాలు, బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి హరీష్ రావుకు ఆత్మీయ స్వాగతం పలికి, కార్యక్రమానికి హాజరైన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులను పరిచయం చేశారు.సుమారు గంటపాటు బస్టాండ్ చౌరస్తా వద్ద ఉన్న హరీష్ రావు అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తల నుంచి శుభాకాంక్షలు స్వీకరించారు. కార్యకర్తలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారితో కలిసి ఫోటోలు



దిగారు.ప్రతి కార్యకర్తను ఆత్మీయంగా పలకరించడం అక్కడి వారిలో ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,



ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఆర్యవైశ్య అధ్యక్షుడు ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన గాండ్ల కులస్తులు



**జమ్మికుంట జులై 1 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్‌కు స్థానిక గాండ్ల కులస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట మండలంగాండ్ల కులస్తులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శరత్ కుమార్ ఆర్యవైశ్య సంఘం లో బలోపేతానికి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో గాండ్ల కుల అధ్యక్షుడు వెన్నంపల్లి విఠల్ దాస్ మండల అధ్యక్షులు పోతునూరి శ్రీశైలం,గాండ్ల కులస్తులు పిల్లలమర్రి రవి చందా శ్రీనివాస్,వెన్నంపల్లి పవన్ కుమార్, వెన్నంపల్లి సురేందర్ లెక్కల సతీష్ కుమార్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆదిత్య పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

**ప్రజావాణి। ఖానాపూర్ నియోజకవర్గం। జన్నారం మండలం జన్నారం, మంచిర్యాల జిల్లా:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జన్నారం మండలంలోని ఆదిత్య పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మగ్గిడి తిరుపతి ఆధ్వర్యంలో డా. గోవర్ధన్ రెడ్డి (ఎం.బి.బి.ఎస్., డి.సి.హెచ్.) గారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి వారి విశిష్ట వైద్య సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ, డా. గోవర్ధన్ రెడ్డి అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలు జన్నారం మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఆయన సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, హాస్పిటల్ వైద్య సిబ్బంది, యాజమాన్య సభ్యులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలు పై మండి పడ్డ వామపక్ష పార్టీ

- కేంద్ర బిజెపి కూటమి తెచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి యన్ గణపతి,జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ లు డిమాండ్

**పలాస ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర బిజెపి ప్రభుత్వం జూలై 1 నుండి అమల్లోకి తెస్తున్న విబిజి రాంజీ చట్టానికి నిరసనగా పలాస మండలం మాకన్నపల్లిలో ఉపాధి హామీ కార్మికులు నిరసన తెలిపారు. ఉపాధిహామీ కార్మికుల పోరాటానికి మద్దతుగా వారు మాట్లాడుతూ వామపక్షాలు సుదీర్ఘకాలం పోరాటం చేసి 2005లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం ద్వారా 90% కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు కేటాయించి ఉపాధి హామీకి గ్యారెంటీ తెచ్చిందని అన్నారు. కేంద్రంలో బిజెపి కూటమి ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తూ బి బి జి రాంజీ చట్టం వలన కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం



నిధులు కేటాయించాలని నిబంధన వలన రాష్ట్రాల నిధులు కేటాయించలేక ఉపాధి చట్టం నిర్వీర్యం అవుతుందని అన్నారు ఉపాధి భద్రత ఉండదని విమర్శించారు. ఈ చట్టం వలన రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రాష్ట్రాల మీద విపరీతమైన భారం పడుతుందని విమర్శించారు. ఇప్పటికే 14 రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశాయని గుర్తు చేశారు కేంద్ర బిజెపి కూటమిలో భాగస్వామిగా ఉన్న టిడిపి జనసేన పార్టీలు రాష్ట్రాలకు అన్యాయం చేసే ఈ చట్టాన్ని ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు.కేంద్రంలో బిజెపి కూటమి గ్రామీణ ప్రజానీకంపై భారాలు వేసి కార్పొరేట్ కంపెనీలకు



రాయితీ ఇస్తోందని విమర్శించారు. వి బి జి రాంజీ పథకం వలన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని వలసలు పెరుగుతాయని ఉపాధి గ్యారంటీ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీకి ఉరి తీసే వి బి జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా జూలై 1వ తేదీన జరుగు పోరాటాలకు సిపిఎం పార్టీ తన సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.గ్రామీణ ఉపాది హామీ కార్మికసంఘం నాయకులు కుత్తుమ్ ధర్మారావు,జె వరలక్ష్మి,యస్ జాన్సీ, కె ఈశ్వరి, బి పోలయ్య, టి ఆనంద్,పాలిన జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు బాతుపురం మాజీ సర్పంచ్ పాపుడమ్మ మృతి

- పలువురు సంతాపము తెలియజేశారు



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ వజ్రపుమండలము బాతుపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ శతాదిక వృద్ధురాలు తామడ పాపుడమ్మ ( 106 ) సవత్సరాలు మృతి చెందారు. మంగళవారం సాయంత్రం ఆమె స్వగృహంలో మృతి చెందారు మహిళలు హక్కులు కోసం ఆనాటి రోజుల్లో భర్త పోలినాయుడు స్ఫూర్తితో ఈమె ఈ ప్రాంత మొట్టమొదటి మహిళా సర్పంచిగా రాణించారు అదేవిధంగా అగ్నికుల క్షత్రియ కుల సంఘానికి కుల అధికారిగా పెద్దగా వ్యవహరించి ఎన్నో కుటుంబాలను తీర్చిదిద్దారు. ఈమెకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె కాగా ఆమె కుమార్తె తామాడ సరస్వతి బాతు పురం సర్పంచిగా అనేక సేవలు అందించారు అంతేకాకుండా సరస్వతి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రత్యేక గాయనిగా సుపరిచితురాలు కావడమే కాకుండా మంచి పేరున్న కుటుంబం కావడంతో పాపుడమ్మ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. ఈమె మృతి పట్ల ఉద్దానము సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్ష కార్యదర్శులు రుద్రా మూర్తి, శివ జ్యోతి , వంకల రాజారావు, నారాయణస్వామి, మురుపెల్లి బాబురావు, జగదీష్ తదితరులు తమ సంతాపాన్ని ప్రకటించారు..

# మున్నూరు కాపు జర్నలిస్టుల నాయకులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆహ్వానం

- భువనగిరి రాజ్యాధికార సమరభేరికి హాజరుకావాలి
- రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూసీ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా నాయకుడు పంతాటి రవీందర్
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్

**జమ్మికుంట జులై 01 (ప్రజావాణి)**ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు రాజకీయ అధికారంలో జనాభాకు తగిన వాటా కల్పించాలనే లక్ష్యంతో జులై 5న భువనగిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరిసభకు హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పిలుపునిచ్చారుఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూసీ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా నాయకుడు పంతాటి రవీందర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి సభకు ఆహ్వాన పత్రికను అందజేశారుఈ సందర్భంగా దాట్ల శ్రీనివాస్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలే అధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ రాజకీయ అధికారం కీలక పదవులు విధాన నిర్ణయాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారుప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఏర్పడటానికి ఈ వర్గాల ఓట్లే కీలకమైనప్పటికీ అధికారంలో మాత్రం వారికి తగిన స్థానం దక్కడం లేదని పేర్కొన్నారుఓట్లు మావిసీట్లు మరొకరివి అనే పరిస్థితికి ముగింపు పలికి జనాభాకు అనుగుణంగా రాజకీయ అధికారంలో వాటా సాధించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు సామాజిక న్యాయం అనేది కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కూడా ఉండాలని అన్నారురాజ్యాధికారం లేకుండా బహుజన వర్గాల సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని అందుకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలన్నీ ఐక్యంగా ముందుకు వచ్చి తమ రాజకీయ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. భువనగిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభ బహుజన రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవాలని, ఈ సభ ద్వారా రాజకీయ చైతన్యానికి కొత్త దిశ ఏర్పడాలని ఆకాంక్షించారుజులై 5న జరిగే సభను భారీ ఎత్తున విజయవంతం చేసి బహుజన రాజ్యాధికార సాధనకు నాంది పలకాలని ఆయనకోరారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధి కార పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్‌తో పాటు నాయకులు నేదురు కుమారస్వామి ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి





**ప్రజావాణి వేములపల్లి జూలై 1 :**వేములపల్లి గ్రామ లో బుధవారం ఉదయం9 గంటల సమయంలోరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మొల్కపట్నం గ్రామానికి చెందిన పోతలబోయిన శివ, తండ్రి సైదులు, కులం యాదవ్ మొల్కపట్నం నుండి ఇందుగుల గ్రామానికి బయలుదేరి వెళుతుండగా అతివేగం తో జాగ్రత్తగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన కంటైనర్KA 51AG 8205 గల వాహనం ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో అతనికి తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# ఆగ్రహంతో రగిలిపోతున్న కోమటిరెడ్డి బ్రదర్...?

- సిఎం షో ఆఫ్ చేస్తున్నా రంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ హాట్ కామెంట్స్.
- యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు నియామకం పై అభ్యంతరం.
- పట్టించుకోకూడదని సీఎం నిర్ణయం.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ సీనియర్ నేత మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బహతంగానే మళ్లీ విమర్శల బాణాలను సంధించారు. పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న వారికి కనీసం విలువ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒరిజిన కాంగ్రెస్ అంటూ కొత్త పదాన్ని అందుకున్నారు. ఇతర పార్టీల నుంచి చేరిన వారికి కాంగ్రెస్లో పదవులు కట్ట బెడుతున్నారంటూ ఆయన చెప్పుకొచ్చారు. అయితే కోమటిరెడ్డి సైతం బిజెపి నుంచి వచ్చారన్న విషయాన్ని మాత్రం మర్చిపోతున్నారు. గత కొంతకాలంగా మంత్రి పదవికి అక్క లేదని అసంతృప్తిగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నల్గొండలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభకు సైతం తన ముఖాన్ని చాటేశారు. ఈరోజు మీడియా




ముందుకు వచ్చి తీయం రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేశారు.

రాజగోపాల్ రెడ్డి సంచలన ఆరోపణలు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షేత్రస్థాయి పనికంటే కేవలం షో ఆఫ్ చేయడమే ఎక్కువ అయింది అంటూ సంచలన ఆరోపణలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తాను కీలక నేతగా ఉన్నప్పటికీ తన పరిధిలోని యాదాద్రి దేవస్థానం బోర్డు నియామకాల విషయంలో కనీసం సమాచారం ఇవ్వక పోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిన్న కాక మొన్న కొత్తగా పార్టీలో చేరిన వారికి పదవులు ఇస్తూ..వారి పెత్తనాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. సీఎం ఏకపక్ష వైఖరి నచ్చక తాను నల్గొండలో అధికార సభకు హాజరు కాలేదన్నారు.

కాంగ్రెస్ వర్గాల్లో చర్చలు...

ప్రస్తుతం రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలి కాంగ్రెస్ పార్టీలో చేర్చకు దారితీస్తుంది. మంత్రి పదవి ఇవ్వలేదన్న క్లారిటీతోనే ఆయన ఈ వాక్యాలు చేశారని కాంగ్రెస్ వర్గాలు చెప్పుకొచ్చాయి. మరోవైపు రేవంత్ రెడ్డి సైతం రాజగోపాల్ రెడ్డి విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు ఎంతవరకు ప్రాధాన్యత ఇవ్వాలో అంతవరకు ఇస్తున్నారు. గతంలో పార్టీ మారిన చరిత్ర ఉన్నందున రాజగోపాల్ రెడ్డి ని కాంగ్రెస్ ఐకాన్ అండ్ పెద్దగా పరిగణంలోకి తీసుకోవడం లేదన్న టాక్ ప్రధానంగా వినిపిస్తుంది. సొంత నియోజకవర్గంలో సైతం రాజగోపాల్ రెడ్డికి పట్టు సడలుతుందని ఆయన విషయంలో పట్టించుకోవాల్సిన పనిలేదని సీఎం రేవంత్ రెడ్డి సైతం ఒక నిర్ణయానికి వచ్చారని పక్క సమాచారం. తన సభకు రాకపోవడం పట్ల రాజగోపాల్ రెడ్డి విషయంలో ఇకనుంచి కఠినంగా ఉండాలని కూడా రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నట్లు సమాచారం తెలుస్తోంది. వేచి చూడాలి మరి ఏం జరుగుతుందో.

# తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం (TRGS) ఈనెల 5న హైదరాబాదులో రాష్ట్ర సమావేశం జయప్రదం చేయండి





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 01:**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5న హైదరాబాదులో జరిగే రాష్ట్ర సమావేశం విజయవంతం చేయాలని ఈరోజు దామర చర్ల మండల కేంద్రంలో పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి గిరిజన యువత, విద్యార్థులు ముందుకు రావాలి ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు గత ప్రభుత్వాలు గిరిజనులు మోసం చేస్తున్నట్టు ఇప్పుడున్న ప్రభుత్వం కూడా గిరిజనులకు మోసం చేస్తుంది ఇచ్చిన హామీలు మరియు రిజర్వేషన్ తో పాటు గిరిజన హక్కుల కోసం ఇప్పుడున్న ప్రభుత్వం స్పష్టంగా పనిచేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు తెలియజేశారు ఈనెల 5న హైదరాబాద్ జరిగే రాష్ట్ర సమావేశంలో గిరిజన సమస్యల పరిష్కారం కోసం గిరిజన హక్కుల కోసం పోరాటాలు నిర్వహించడానికి చర్చ లు జరుగుతాయని తెలియజేస్తున్నాము మరియు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు కృష్ణ నాయక్ రమేష్ నాయక్ రాజా నాయక్ సీతారాం నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# డాక్టర్లను సన్మానించిన ఐహెచ్ఆర్సిఐ సభ్యులు...



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01డాక్టర్స్ డే ను పురస్కరించుకొని ఐహెచ్ఆర్సిఐ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ కుమారి , నిర్మల హాస్పిటల్ యాజమాన్యురాలు డాక్టర్ ఆర్. ద్విజ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు రోగులకు మీరు చేసే సేవలు అభినంద నీయమని కొనియాడారు. మీరు వైద్య వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కోరుతూ మీరు నుండి నూరేళ్లు ఆయు రారోగ్యాలతో ఉంటేనే ప్రజల ఆరోగ్యాలు బాగు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుకూటపు చంద్రశేఖర్ , సెక్రటరీ బిజ్జాల శ్రీనివాస్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇటికల లావణ్య దేవేందర్ , మహిళా సెక్రటరీ కుకూటపు తేజస్వి , సంధ్యారాణి , పట్టణ అధ్యక్షులు సోమ కృష్ణమూర్తి , రాణి , మాజీ అధ్యక్షులు చీకటిమల్ల రాములు , కోశాధికారి జంగాల హనుమంతరావు , చీఫ్ అడ్వైజర్ గోనె జ్ఞానేశ్వరి , కార్యవర్గ సభ్యులు కుకూటపు అశోకు , బుస్స శ్రీనివాస్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోల్సాని సురేష్ దశ దినకర్మ కార్యక్రమంకు హాజరైన

- హుజురాబాద్ఎమ్మెల్యేపాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



జమ్మికుంట జులై 1 (ప్రజావాణి)జమ్మికుంట పట్టణ పరిధిలో పోల్సాని సమ్మారావు కుమారుడు సురేష్ ఇటీవల మృతిచెందిగా వారి దశ దినకర్మ కార్యక్రమంకు స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కోలుగురి సురేష్,చింతల శ్రీనివాస్,బొద్దుల రవీందర్.వెంకటేష్,భాస్కర్,జానీ తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్‌లో డాక్టర్స్ డే ఘనంగా వేడుకలు

- డాక్టర్లకు ఘనంగా సన్మానం.





ప్రజావాణి , ముస్తాబాద్ జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ముస్తాబాద్ లో వైద్యులకు ఘన సన్మానం నిర్వహించారు. సమాజానికి విశేష సేవలు అందిస్తున్న వైద్యులను అభినందిస్తూ కవులు రచయితలు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి మెమోరెంటలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్, డాక్టర్ రాజారాం, డాక్టర్ అర్చన, డాక్టర్ క్రాంతి కుమార్లను ఘనంగా సన్మానించి, వారి వైద్య సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముస్తాబాద్ మండలంలో తో పాటు పక్క మండలాల ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యమైనవని, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రాణాలను కాపాడేందుకు వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆకునూరు శంకరయ్య, సిరిసిల్ల సాహిత్య సమితి సహాయ అధ్యక్షులు నేరోజు రమేష్, ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్,కవి జుకంటి జగన్నాథం, ప్రముఖులు పాల్గొని డాక్టర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# అక్కినపల్లిలో సీసీ కెమెరాల ప్రారంభం





ప్రజావాణి,నంగునూరు, జూలై 1: నంగునూరు మండలం అక్కినపల్లి గ్రామంలో బుధవారం సీసీ కెమెరాల ప్రారంభోత్సవం నిర్వహించారు. రాజగోపాల్పేట ఎస్సై వివేక్, గ్రామ సర్పంచ్ పోతరాజు రేణుక, ఉపసర్పంచ్ నాగారపు అఖిల సంయుక్తంగా సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణకు ఎంతో దోహదపడు తుందని అన్నారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించేందుకు, విచారణను వేగవంతం చేయడానికి సీసీ కెమెరాల దృశ్యాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాల భద్రతపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాల్లో శాంతిభద్రతలను మరింత పటిష్ఠంగా కాపాడగలమని పేర్కొన్నారు. గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ శానిటేషన్ కార్మికులు క్రమశిక్షణాయుతంగా పని చేయాలి

- మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 01 మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ శానిటేషన్ కార్మికులతో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ కార్మికులు విధుల పట్ల క్రమశిక్షణాయతంగా పనిచేయాలని అలాగే మీరు కూడ విధుల పట్ల జాగ్రత్త వహించాలని కార్మికులు ప్రతిరోజు విధులకు గైరాజర్ అవుతున్నారని ఒక్కో కార్మికుడు 3 నుండి 4 నెలలు విధులకు హాజరు కావడంలేదని అలా చేయ్యడం వల్ల వార్డులో శానిటేషన్ పూర్తిగా స్తంభించి మిగతా సిబ్బందికి భారం పడుతుందని అంతే కాకుండా వార్డు కౌన్సిలర్లకు కూడా ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని ఎవరైనా అనారోగ్యానికి గురైనట్లయితే కమిషనర్ గగారికి గాని లేదా సంబంధిత అధికారులకు తెలియజేసినట్లయితే మీకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని అనుమతి లేకుండా విధులకు గైరాజర్ అయినట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు విధుల పట్ల ఏమైనా ఇబ్బందులు ఎదురైనట్లయితే కమిషనర్ లేదా మాకు తెలియజేయాలని వాటిని పరిష్కరిస్తామని అన్నారు దయచేసి పట్టణ ప్రజలు కూడ మన పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న మా మున్సిపల్ కార్మికులకు సహకరించాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవాన్లు జయరాజ్,మోహన్, కరుణాకర్,అనిల్,చిన్న,వేణు లాల్ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి...

- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 01డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని,నిర్మాణం పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు పోచంపల్లి మండలంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.మొత్తం ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించారో , వాటిలో ఎన్ని పూర్తయ్యాయని , ఇంకా ఇండ్లు ఎన్ని వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ సంబంధిత వివరాలు అడిగి తెలుసు కున్నారు. అలాగే ఇంకా పెండింగ్లో ఉన్న పనులు ఏమిటి వాటి పూర్తి స్థితి ఎలా ఉందని అధికారులను ఆరా తీసి ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి మౌళిక వసతులు పూర్తి చేయాలని , త్రాగునీటి సరఫరా , విద్యుత్ , మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో జాప్యం , అల సత్వం ప్రదర్శించిన అధికారుల పై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. పనులలో వేగం పెంచి , నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖారాలో బల్లి కలకలం..బాలాజీ స్వీట్ షాప్‌కు తాళం

- చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులు.
- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం



అధికారులను నిలదీసిన స్థానికులు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి/ప్రజావాణి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ బాలాజీ స్వీట్ షాప్‌లో విక్రయించిన ఖారాలో చనిపోయిన బల్లి కనిపించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఘటనపై స్పందించిన ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు బుధవారం దుకాణాన్ని తనిఖీ చేసి తాళం వేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇప్పటికే షాపు యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

**చికిత్సలో చిన్నారులు**

బాధిత కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం, ఖారా తిన్న ఇద్దరు చిన్నారులు ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

దుకాణాన్ని తనిఖీ చేసేందుకు వచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులను స్థానికులు ప్రశ్నించారు. హోటళ్లు, స్వీట్ షాపులు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై నిరంతర తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

**సీజ్ చేయలేదెందుకు..?**

దుకాణాన్ని పూర్తిస్థాయిలో సీజ్ చేయకుండా కేవలం తాళం వేసి తాళం చెవులను అధికారులు తీసుకెళ్లడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు ఏమిటో వెల్లడించాలని కోరుతున్నారు.

**నమూనాల పరీక్ష తర్వాతే పూర్తి స్పష్టత**

దుకాణంలో ఆహార పదార్థాల నమూనాలను అధికారులు సేకరించినట్లు సమాచారం. పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారిక ప్రకటన కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు.

# ఉపాధ్యాయుల నిబద్ధతతోనే ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన ఫలితాలు...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యార్థులకు మెరుగైన విద్య అందడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, విద్యాశాఖలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులు--ఉపాధ్యాయుల హాజరు, యూనిఫారాల పంపిణీ, యూడైస్ అప్‌డేట్, ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతులతో పాటు ప్రీ-ప్రైమరీ తరగతుల్లో కూడా విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని సూచీల్లో ఖమ్మం జిల్లా ముందంజలో నిలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. యూడైస్ వివరాలను పూర్తిస్థాయిలో నవీకరించడంతో పాటు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల విద్యాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను తరచూ సందర్శిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచేందుకు సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం, ఆలోచించడం, నేర్చుకున్న విషయాలను సృజనాత్మకంగా వ్యక్తీకరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొన్నారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, ముఖ్యంగా పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, అందరూ సంకల్పంతో పనిచేస్తే ఖమ్మం జిల్లా విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఈఓ సదానందం, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి

- సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ గజ్వేల్
- వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడే దైవ స్వరూపులు.
- డాక్టర్. రేఖ రాణి





**సిద్దిపేట.జూలై .1.(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు జాతీయ వైద్యుల దినోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేఖారాణి మాట్లాడుతూ "అమ్మ జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మ: ఇస్తారని, "వైద్యో నారాయణో హరి" వైద్యులు అంటే సాక్షాత్తు భగవంతుని సమానమని అపారమైన ఒత్తిడి, నిస్సత్వ, భావోద్వేక, సవాలను ఎన్నో ఎదుర్కొంటూ వైద్యులు ఓపికగా వైద్యం అందిస్తూ సాధారణ ప్రజల ప్రాణాలను కాపాడి తమ జీవితాలను అంకితం చేస్తున్నారని కొనియాడినారు. అవిశ్రాంతి, కృషి, త్యాగము, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంతోమంది ప్రాణాలకు కొత్త జీవం అందిస్తూ, తమ సేవా భావంతో, సమాజానికి అండగా ఉంటూ, సమయము, పరిస్థితి, అలసట, అని తేడా లేకుండా ప్రతి రోగి ఆరోగ్యం ముఖ్యంగా వైద్య రంగానికి విశేష సేవలు అందించే డాక్టర్ల సేవలు అమూల్యమని అభినందించారు. మనదేశంలో ప్రసిద్ధి చెందిన వైద్యులలో పశ్చిమబెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డాక్టర్ బీదాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని డాక్టర్స్ డే జరుపుకుంటామని వైద్య రంగానికి విశేష సేవలు అందించి తాను సంపాదించింది అంతా పేదలకు చెందాలని ఆకాంక్షించిన మానవతా వాదాన్ని కొనియాడినారు. ఈ సందర్భంగా హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రేఖరాణి హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్లను సన్మానించడం జరిగింది. అనంతరం కేకు కట్ చేసి ఆప్యాయంగా సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము ఆర్ ఎం ఓ డాక్టర్ శ్రీధర్ ఆర్. ఎం. ఓ, డాక్టర్ రాకేష్ సింగ్ ఆప్తమాలోజిస్ట్, డాక్టర్స్ బిందు, మహేశ్వరి, సమీక్ష, రజిత,సాయి శ్రీ ,డాక్టర్ ప్రియాంక ,నర్సింగ్ సూపరిండెంట్స్ శివపార్వతి ,సువర్ణ ఉమామహేశ్వరి సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ హెప్సిబా హెడ్ నర్స్ రాంబాయి, ఉజ్మా ఖాతున్ , రమాదేవి, రోజులిన్, హెల్త్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్లు గౌతమ్, యాదమ్మ, విజయ్ కుమారి, కల్పన, మహేశ్వరి, మంజులత, మంజూష, ఆఫీస్ స్టాఫ్ లలిత, అఖిల, కమలాకర్, సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, పారామెడికల్ , శానిటేషన్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# మావిగాన్ ఆలోచనకు మద్దతు నివ్వండి

- ఉత్తరాంధ్ర అభివృద్ధికోసము మావిగాన్ ఆలోచనకు మద్దతు నివ్వండి.
- వైసీపీ జిల్లా అదికార ప్రతినిధి బమ్మిడి దుర్యదన రావు




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తీసుకొచ్చిన మావిగాన్ ఆలోచనకు మద్దతు ఇస్తే ఉత్తరాంధ్ర ప్రజలకు మేలు జరుగుతుందని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి బమ్మిడి దుర్యదన రావు స్పష్టం చేశారు.. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కూటమి సర్కారు అమరావతి పేరుతో నిర్మాణం చేస్తున్న రాజధాని ఒకే సామాజిక వర్గానికి మేలు జరిగే విధంగా ఉందనీ ముఖ్యమంత్రి వైఎస్సే జగన్ మోహన్ రెడ్డి తెలియజేసినట్టు శ్రీకాకుళం జిల్లా వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధి చేశారు చెప్పారు. జగన్ మావిగాన్ ఫార్ములాతోనే ఉత్తరాంధ్ర, రాయలసీమకు సమన్యాయం జరుగుతుందని అన్నారు– విశాఖ–పరిపాలనా రాజధాని అయితే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు అభివృద్ధి తో పాటు 33 వేల ఎకరాల అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్.. చంద్రబాబు బినామీలకు ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు సమన్యాయం జరగాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన 'మూవిగన్' ఫార్ములాతోనే సాధ్యమని, ముఖ్యంగా దశాబ్దాలుగా వెనుకబడిన ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ఉద్ఘాటించారు.

# కాంగ్రెస్‌లోకి చేరికల జోరు..!

- ఆరేకోడు నుంచి అధికార పార్టీలోకి బీఆర్ఎస్, సీపీఎం ముఖ్య నేతలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జులై 1:** నేలకొండపల్లి మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో ఆరేకోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీపీఎం ముఖ్య నేత పేరెల్లి మధు, బీఆర్ఎస్ ముఖ్య నేత ఎనిగండ్ల రాంబాబు తమ అనుచరులతో కలిసి అధికార పార్టీ బాట పట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలివేరు బాబు, గునిగంటి రమేష్, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి సురేష్, కుసుమ రాజ, ఆరెంపుల రామారావు, మహిళా నాయకురాళ్లు గన్నోజు గోవిందమ్మ, అరేంపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి... పేదలకు పెన్నిధి



**మేడిపల్లి జూలై 01( మన ప్రజావాణి)** సిఎం సహాయనిధి పేదలకు పెన్నిదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బొల్లిగూడెం వెస్ట్ బాలాజీ నగర్ కాలనీలో నివాసం ఉండే ఎన్ రెడ్డి స్వప్న కుమారి భర్త రాకేష్ రెడ్డి అనారోగ్య కారణంగా నిమ్స్ ఆసుపత్రి వైద్య ఖర్చులకు 250000 రూపాయలు ఎన్ ఓసిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా ఎన్ రెడ్డి స్వప్న కుమారి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడతం లోకేష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళిక చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- విపత్తుల సన్నద్ధతపై ఎన్డీఆర్ఎఫ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన దళం) అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, పడవలు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణమే స్పందించేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, జిల్లా యంత్రాంగం,పోలీసు, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత వరదల అనుభవంతో అధికారులు పకడ్బందీ కార్యాచరణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ కు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, కలెక్టరేట్ ఓఎస్డీ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ అధికారి రామిరెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్, కానిస్టేబుల్స్ సందీప్ రెడ్డి, ఆంజనేయులు నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రయాణంలో ఇంటర్ ఒరిజినల్ లాంగ్ మెమో పోగొట్టుకున్న యువకుడు




**దమ్మపేట,ప్రజావాణి న్యూస్ ,జూన్ 01:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం బాలరాజుగూడెం గ్రామానికి చెందిన కొమరం రిషింద్ర (తండ్రి: వెంకటేశ్వరావు)వయసు 21 సంవత్సరాలు. గత నెల జూన్ 12వ తేదీన గోదావరిఖని డిపోకు చెందిన గోదావరిఖని– –భద్రాచలం (సర్వీస్ కోడ్: 7258) బస్సులో కరీంనగర్ నుంచి కొత్తగూడెం వరకు ప్రయాణం చేశారు. ఈ ప్రయాణంలో ఆయనకు చెందిన ఇంటర్మీడియట్ ఒరిజినల్ లాంగ్ మెమో బ్యాగ్ లో కనిపించకుండా పోయింది. అనంతరం బస్సు లో వెతికినప్పటికీ ఆ మెమో ఆచూకీ లభించలేదని రిషింద్ర తెలిపారు. తన విద్యా సంబంధిత ముఖ్యమైన పత్రం కావడంతో, ఎవరికైనా ఆ మెమో దొరికినా లేదా దాని గురించి సమాచారం తెలిసినా వెంటనే 9573539957 నంబర్‌కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 1:**ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. కళాశాలలకు అవసరమైన అదనపు మౌలిక వసతులపై ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సూచించారు. బుధవారం మంథనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, బోధనా పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మంథని పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) తమ పరిధిలోని ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని సక్రమంగా నింపేందుకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ప్రతి ఓటరు నుంచి నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సేకరించి, నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తదుపరి కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని సందర్శించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. మిగిలిన మరమ్మతులు, తుదిదశ పనులను వేగంగా పూర్తి చేసి కార్యాలయాన్ని త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని తహసీల్దార్ అరిఫొద్దిన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, కమాన్‌పూర్ తహసీల్దార్ వాసంతి, పీఆర్ ఏఈ జగదీష్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ



**ప్రజావాణి,నంగునూరు, జూలై 1:** నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు బుధవారం సర్పంచ్ ఇంగే నరేష్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి, నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేష్, ఉప సర్పంచ్ తిప్పనివి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంగళారపు వెంకటేష్, గ్రామ ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఆర్మూర్‌లో ఖాందేశ్ శ్రీనివాస్ నివాసానికి మంత్రి పొన్నం ప్రభాకర్

- నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం



**ఆర్మూర్ టౌన్, జూలై 01 (మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్‌కు చెందిన పీసీసీ మాజీ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్, సంగీత దంపతుల నివాసానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం విచ్చేసి వారి కుమార్తె, అల్లుడిని ఆశీర్వదించారు. ఇటీవల జరిగిన వివాహ వేడుకకు హాజరు కాలేకపోయిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్మూర్ పర్యటన సందర్భంగా ఖాందేశ్ కాంప్లెక్స్‌లోని శ్రీనివాస్ స్వగృహానికి చేరుకుని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఖాందేశ్ శ్రీనివాస్, సంగీత దంపతులు మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మంత్రి కొంతసేపు ఆత్మీయంగా గడిపి జ్ఞాపికగా గ్రూప్ ఫోటోలు దిగారు. మంత్రి పర్యటన సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, జిల్లా రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, డీడీఓ రమేష్ రాథోడ్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీఐ రాహుల్ కుమార్ మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోనేల హరి రఘు, వైస్ చైర్మన్ కాట్‌పల్లి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు శాల ప్రసాద్, భూపేందర్, సృజన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ పస్క నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, నాయకులు జిమ్మి రవి, గిరి, వార్డెన్ మచ్చేందర్, వార్డెన్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు సింగారం లో గోశాలకు స్థలాన్ని కేటాయించాలని వినతి



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని కొత్తగట్టు సింగారం లో శ్రీ రాజీవ్ దీక్షిత్ గోమాత సొసైటీ సభ్యులు బుధవారం ఉప సర్పంచ్ మరియు సెక్రెటరీ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ గో సంరక్షణ కోసం సొసైటీలో 10 గోమాతలను పోషిస్తున్నామని తెలిపారు గోమాతల నివాసం కోసం ప్రభుత్వం కొత్తగట్టు సింగారంలో ఉన్న కొంత ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అమీన్‌పూర్‌లో జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ షోరూం, పులావ్ హట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**అమీన్‌పూర్, జూలై 1 (ప్రజావాణి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు అందిస్తున్న సబ్సిడీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట-- ఇక్రిశాట్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ షోరూంతో పాటు పులావ్ హట్ హోటల్‌ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణహిత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు ప్రజలకు ఇంధన వ్యయం కూడా తగ్గుతుందని అన్నారు. కొత్తగా ప్రారంభమైన జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ షోరూం విజయవంతం కావాలని, పులావ్ హట్ హోటల్ నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్‌లో ఇటువంటి ఆధునిక వ్యాపార సంస్థలు ఏర్పాటవడం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందారం రమేష్ గౌడ్, ఐలాపూర్ నర్సింగ్ రావు, స్థానిక నాయకులు, వ్యాపారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరిలో ప్రైవేట్ స్కూల్ బస్సుల నిలిపివేత

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం





**చెన్నారావుపేట జూలై 1 ప్రజావాణి:** మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ప్రైవేట్ స్కూల్ బస్సులను గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్ నేతృత్వంలో వార్డ్ సభ్యులు తాడెం ప్రభాకర్, మల్లం సాగర్, ఇసంపెల్లి మమత బిక్షపతి, కర్కాల అఖిల్, ఉపాధ్యాయులు పడదం కట్టస్వామి కలిసి ఈ నిరసన చేపట్టారు.?గ్రామంలోకి ప్రైవేట్ పాఠశాలల వాహనాలు రావద్దంటూ వారు స్పష్టం చేశారు.?ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, నాణ్యమైన విద్యా విధానంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, వాటిని ఆదరించాలని సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని తీర్మానించారు.

## పర్యాటక శాఖ అధికారులతో కలిసి లక్నాపూర్ ప్రాజెక్టును పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి, జూలై 01:** పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టును పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సార్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పర్యాటక శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, లక్నాపూర్ ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక సదుపాయాలు, వినోద సౌకర్యాల కల్పనతో పాటు ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలపై చర్చించినట్లు తెలిపారు.

## నిబంధనలు పాటించని వారిపై చర్యలు: ఎస్సై రాజేష్ రెడ్డి





**చెన్నారావుపేట జూలై 01 ప్రజావాణి** మండల కేంద్రంలో బుధవారం ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహన చోదకులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, త్రిపుల్ రైడింగ్ చేయకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు. అతివేగం ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా నిర్ణీత వేగంతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, హెల్మెట్ మరియు సరైన పత్రాలు లేకుండా ప్రయాణాలు చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన

- శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జులై 1 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని ఇటీవల మృతిచెందిన భైరవేణి రమేష్, పిట్టల భద్రయ్య కుటుంబాలను హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్ మైస రవిచింతల శ్రీనివాస్ దయ్యాల శ్రీనివాస్ భోగం వెంకటేష్, జక్కే రవీందర్, హరీష్, స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి తనిఖీ చేశారు. గోడౌన్‌లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గదుల సీల్స్‌ను పరిశీలించారు. గోడౌన్ భద్రతకు సంబంధించిన నమోదు పుస్తకాన్ని (సెక్యూరిటీ రిజిస్టర్) తనిఖీ చేసి, విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గోడౌన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, 24 గంటల పాటు నిఘా వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ఫైర్ అలారం వ్యవస్థ, అగ్నిమాపక యంత్రాల పనితీరు, వాటి నిర్వహణ పరిస్థితిని పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సెక్యూరిటీ గార్డులు, ఎన్నికల శాఖ అధికారులకు తెలిపారు. ఈ తనిఖీలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, తదితరులు వున్నారు.

# ప్రభుత్వ బడుల్లో పెరిగిన నమోదు

- జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము
- వీరాపూర్ స్కూల్‌లో 80 మంది చేరికపై ప్రశంసలు



**రాయికల్: జూలై 01(ప్రజావాణి)** గ్రామ స్థాయిలోని ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసి బడుల బలోపేతానికి సహకరించడం సంతోషదాయకమని, ఫలితంగా జగిత్యాల జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అన్నారు. బుధవారం రాయికల్ మండలం వీరాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఒకటో తరగతిలో నమోదైన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరాపూర్ గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గం, ఏపీసీ సభ్యులు, ఉపాధ్యాయులు దాదాపు 80 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడానికి చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు."గ్రామస్థులు తమ గ్రామంలోని బడిని కాపాడు కోవాలి. బడిలో పిల్లల సంఖ్య పెరిగితే ప్రభుత్వం నుండి అవసరమైన వసతులు సమకూరుతాయి. విద్య వ్యాపార సరుకు కాదు, దేశ భవిష్యత్తు నిర్మించే పునాది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతారు" అని తెలిపారు. నమోదైన పిల్లలను పాఠశాలకు సక్రమంగా పంపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన ఉంటుందని, పాఠశాలకు వాటర్ ఫిల్టర్, టీవీ వంటి సదుపాయాలను స్వచ్ఛందంగా కల్పించిన పూర్వ ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డిని అభినందించారు. గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ తీర్మానం మేరకు ముగ్గురు ప్రైవేట్ ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. పాఠశాల ఆటస్థలం మధ్య నుండి వెళ్తున్న విద్యుత్ లైన్ పిల్లలకు ప్రమాదకరంగా ఉందని, ఆ వైర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారంపెల్లి ఆంజనేయులు, తాట్లవాయి సముదాయం హెచ్ఎం బోగ రమేష్, ఆలూరు హెచ్ఎం బీమనాతి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి, వార్డు సభ్యురాలు నీలి మమత, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వర్ణ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 15 రోజులు కీలకమని, ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 95.78 శాతం పూర్తయినట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నూతి సత్యనారాయణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, కోడిరెక్క ఉమాశంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి పొట్టెల స్వామి.






**రాయపోల్ జూలై .1 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోకేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించిన వీబీజీ రాంజీ చట్టాన్ని అమలు చేయకుండా, పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి పొట్టెల స్వామి డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడంతో పాటు విద్యుత్ సవరణ చట్టాన్ని కూడా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో వి బి జి రాంజీ చట్టానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల పోరాటాలు, వామపక్ష పార్టీల మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. కొత్త చట్టంలో 125 రోజుల పని కల్పిస్తామని ప్రచారం చేస్తున్నప్పటికీ, అందుకు అవసరమైన నిధుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పుకుంటోందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం సుమారు 90 శాతం నిధులు అందించేదని, ఇప్పుడు 60 శాతం మాత్రమే భరిస్తూ మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలపై మోపడం సరికాదన్నారు. వ్యవసాయ పనుల సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధి పనులు నిలిపివేయాలని కొత్త చట్టంలో నిబంధనలు ఉండటం వల్ల గ్రామీణ కూలీలు తీవ్రంగా నష్టపోతారన్నారు. కనీస వేతనాలపై కూడా స్పష్టమైన హామీ లేదని తెలిపారు. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం ఫోటోలు అప్‌లోడ్ చేసినప్పుడే వేతనాలు చెల్లిస్తామని నిబంధన పెట్టడం వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తితే కూలీలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు పనుల ఎంపికలో ఉన్న అధికారాన్ని తొలగించి, కేంద్ర ప్రభుత్వమే పనులను నిర్ణయించే విధానం స్థానిక స్వయం పాలనకు విరుద్ధమన్నారు. కొత్త చట్టం అమల్లోకి వస్తే ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ కూలీల పని హక్కులను హరించే వీబీజీ రాంజీ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయవద్దని, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధమైన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని కూడా ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కాసుల మహేందర్, సిఐటియు మండల కార్యదర్శి ఉడిది నాగరాజు, సభ్యులు ప్రభాకర్, స్వామి, ఎల్లయ్య, ఆంజనేయులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు దుర్గాప్రసాద్

**రాయపోల్ జూలై 1 (ప్రజావాణి)**సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా జాల దుర్గాప్రసాద్ నియమితుల య్యారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షా రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వుల్లో రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రామారం గ్రామానికి చెందిన జాల దుర్గాప్రసాద్ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా జాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం



వివేక్ వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తుముకుంట అంక్షా రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ రాష్ట్ర, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తానన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతానని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలను పార్టీతో అనుసంధానం చేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి

- అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా,



దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు



అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు. బీఎల్వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు. అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కొండాపూర్‌లో ఘనంగా 'గో టూ విలేజ్' కార్యక్రమం

- ప్రతి మాదిగ బిడ్డా చదువుకోవాలనేదే మంద కృష్ణ మాదిగ కల

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూలై 01 (ప్రజావాణి):**పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో 'గో టూ విలేజ్' 40 డేస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. చదువే మన ఆయుధం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడారు. ముప్పై ఏళ్లుగా అహర్నిశలు శ్రమించి, ఎన్నో పోరాటాల ద్వారా వర్గీకరణ



సాధించిన మన జాతి దేవుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం గ్రామాల్లోని ప్రతి మాదిగ బిడ్డను ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ద్వారా వచ్చే ఫలాలు మనకు అందాలంటే చదువు ఒక్కటే మార్గమని, మంద కృష్ణ కన్న కల నెరవేరాలంటే విద్యావంతులు కావడం ఎంతో ముఖ్యమని వారు స్పష్టం చేశారు. జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రానున్న జులై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రతి పల్లెలోనూ, ప్రతి మాదిగ పేటలోనూ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షులు అరెల్లి అనిల్, వార్డు సభ్యులు చెన్న అంజయ్య పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు లింగంపల్లి చిన్నయ్య, సాగర్, వేణుగోపాల్, భూమయ్య, గౌరయ్య, లింగయ్య, రాజయ్య, వేణు, సాయిజస్వంత్, వినోద్, శంకరయ్య, అభిలాష్, వెంకటేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం ఆర్ ఎఫ్ తో పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం.

- కొండాపూర్ మండలంలో రూ.5.75 లక్షల చెక్కుల పంపిణీ.
- లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి.

**కొండాపూర్, జూలై 1 (ప్రజావాణి):**కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ. 5.75 లక్షల విలువైన చెక్కులను బుధవారం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు



అనారోగ్యం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ముఖ్యమంత్రి అందిస్తున్న ఈ సహాయం అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం సహాయ నిధి ద్వారా అందిన సహాయానికి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు సతీష్, రాజు, జానయ్య, వినీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**ఆర్మూర్ టౌన్ జూలై 01(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్‌కు చెందిన టీపీసీసీ మాజీ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్--సంగీత దంపతుల నివాసానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఖాందేశ్ శ్రీనివాస్ దంపతులు ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కొంతసేపు ఆత్మీయంగా ముచ్చటించి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోనెల హరి రఘు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ కాట్‌పల్లి వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు రెడ్డి, కౌన్సిలర్లు రవి గౌడ్, భూపేందర్, బారడ్ రమేష్, శాల ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, సర్పంచ్ ఇట్టడి లింగారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, నాయకులు దేగాం శ్రీనివాస్ రెడ్డి, ఫతేపూర్ పోచయ్య, గిరి, చిట్టి రెడ్డి, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు



**సంగారెడ్డి ప్రతినిధి మన సమగ్ర ప్రజావాణి : జులై 01**డాక్టర్స్ డే సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీహరి గారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లకు మెమెంటోలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. అనారోగ్య సమయంలో ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించే ప్రతి వైద్యుడు సమాజానికి స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రెజింతల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మసూద్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, విష్ణు, జలేందర్, దిలీప్, సంగమేష్, అఖిల్, హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం లోని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ నివాసి సుధా కుమారి స్వల్ప అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయి పూర్తి ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్న సుధా కుమారి కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60,000/- రూపాయల చెక్కుని వారి నివాసంలో వారికి అందజేయడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరమని డివిజన్లోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తొందరగా ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బంటి గౌడ్, సత్యవతి మొదలగువారు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**చెన్నారావుపేట జూలై 01 ప్రజావాణి** భార్యతో గొడవపడి ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కాల్ నాయక్ తండాకు చెందిన భూక్య వీరు (36) దంపతుల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 7న రాత్రి వీరు మద్యమత్తులో భార్యతో గొడవపడి, వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మొదట నర్సంపేట, ఆపై మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి వీరు మృతి చెందాడు. మృతుని తల్లి కంసీ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసి, శవపంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం తో ముందే మొలకలు ధాన్యం విత్తనాలు అమ్మకాలు

- డీలర్లు కు కొమ్ము కాస్తున్న అధికారులు
- గంపెడు ఆశలు తో విత్తనాలు కొన్న రైతులకు బస్తాలోనే మొలకలు
- అయోమయం లో రైతులు





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**వ్యవసాయ శాఖ అధికారులు అలక్ష్యం వల్ల బస్టాలోనే ధాన్యం మొలకలు వచ్చే విత్తనాలను రైతులకు అంటగట్టిన డీలర్లు నిర్లక్ష్యం పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. పలాస మండలము లో ఒక రైతు వరి విత్తనాల్ని డీలర్ వద్ద కొనుగోలు చేరారు.. పొలముకు ఎద పద్ధతిలో విత్తనాలను వేసేందుకు సిద్ధము అయ్యారు.. తీరా విత్తనాల బస్తా విప్పి చూస్తే రైతు అవక్కు అయ్యాడు.. విత్తనాలు బస్తాలోనే ధాన్యము మొలకలు ఉండడము తో రైతు అవాక్కు అయ్యాడు. ఇలాంటీ రైతు వ్యతిరేక విధానాలు అమలు జరుగుతున్న అధికారులు జోక్యం పట్టించు కోవడం లేదనీ రైతు సంఘాలు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.. ఇప్పటికైనా ఉన్నతి అధికారలు జోక్యము చేసుకొని ఇక్కడ రైతులకు న్యాయం చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్.హాస్పిటల్స్‌లో జూలై 2 నుంచి 4 వరకు కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్

- ఉచిత కన్సల్టేషన్తో పాటు ఈ సి జి 2 డి ఈ సి హెచ్ ఓ పరీక్షలు కూడా ఉచితం
- ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా ఎం. ఫణీంద్ర



**జమ్మికుంట జూలై 1 (ప్రజావాణి)** గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్స్ వరంగల్ ఆధ్వర్యంలో జూలై 2, 2026 నుండి జూలై 4, 2026 వరకు ప్రత్యేక కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి ఈ శిబిరంలో ప్రముఖ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా ఎం. ఫణీంద్ర రోగులను పరీక్షించి వైద్య సలహాలు అందించనున్నారుఈ సందర్భంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత కన్సల్టేషన్తో పాటు ఈ సి జి 2 డి ఈ సి హెచ్ ఓ పరీక్షలు కూడా ఉచితంగానిర్వహించబడతాయిఅలాగే క్యాంప్‌లో గుర్తించిన అవసరమైన ఇన్వెస్టిగేషన్స్‌పై 50% వరకు ప్రత్యేక రాయితీ అందించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యంవెల్లడించిందిశిబిరం వివరాలుతేదీలు: 2 జూలై 2026 నుండి 4 జూలై 2026 వరకుసమయం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకుస్థలం అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ కొత్తపేట క్రాస్ రోడ్స్ ఆరేపల్లి, వరంగల్ 506006 గుండె నొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది గుండె దడ అధిక రక్తపోటు మధుమేహం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రియాజమాన్యంకోరిందిమరిన్ని వివరాలకు 9459875555

# విప్లవ గడ్డ బొడ్డపాడులో డీస్పీ

- టి. భవానీ ఆధ్వర్యములో అవగాహన సదస్సు జరిగింది
- 'అభయం',హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం జరిగింది.





**పలాస ప్రజావాణి ప్రతినిధి.**శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ విప్లవ గడ్డ బొడ్డపాడు గ్రామము లో కాశీబుగ్గ డీఎస్పీ టి భవానీ ఆధ్వర్యములో హెల్మెట్ వాడకము పై అవగాహన సదస్సు జరిగింది. బుధవారం "అభయం"కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ప్రజల్లో రహదారి భద్రత, మహిళల రక్షణ,చట్టాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాశీబుగ్గ డీఎస్పీ టీ. భవాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.రామకృష్ణ,ఎస్ఐ సునీల్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు, విద్యార్థులు సహా గ్రామానికి చెందిన సుమారు 200 మంది వరకు హాజరు అయ్యారు.

# తొండం లేని వినాయకుడు- ప్రపంచంలోనే ఏకైక నరముఖ బాల గణపతి ఆలయం ఇదే!



సాధారణంగా వినాయకుని స్వరూపం అనగానే చిన్న చిన్న కళ్లు, పెద్ద చెవులు, అతి పెద్ద బొజ్జ, తొండంతో కూడిన స్వరూపం మన కళ్ల ముందు కదలాడుతుంది. సాధారణంగా గజముఖం తో దర్శనమిచ్చే దర్శనమిచ్చే వినాయకుడు ఒకచోట మాత్రం మనవాకారంలో దర్శనమివ్వడం విశేషం, అది కూడా తొండం లేకుండా! ఈ ప్రత్యేకమైన గణపతి ఆకారం ప్రపంచంలో మరెక్కడా ఉండదు.నరముఖ వినాయక ఆలయం ఎక్కడ ఉంది?మానవుని ముఖంతో తొండం లేకుండా ఉండే ఆది గణపతి ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిలతర్పణపురి గ్రామంలో ముక్తీశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసి ఉంది. ఈ దేవాలయంలో మానవ రూపంలో వినాయకుడు దర్శనమిస్తాడు. ఈ గుడి తొండం లేని ఏకైక దేవాలయంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. మానవ రూపంలో కనిపించే ఈ దేవుడిని 'నర ముఖ' గణపతిగా పిలుస్తారు. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు ముక్తీశ్వరర్‌గా స్వర్ణవల్లి సమేతుడై వెలసి ఉన్నాడు.

తిలతర్పణపురి పేరు ఇలా వచ్చింది

పూర్వం శ్రీరాముడు దశరథ మహారాజు మరణానంతరం భారతదేశమంతా తిరిగి ఎన్నో చోట్ల పిండాలు పెట్టినప్పటికీ తన తండ్రికి ముక్తి లభించకపోవడంతో శివుని ప్రార్థించగా పరమశివుడు ఇక్కడ ఉన్న కొలనులో స్నానం చేసి తన తండ్రికి పితృ తర్పణాలు వదిలి పెట్టమని చెప్పినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. శ్రీరాముడు తర్పణాలు విడిచిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రాన్ని "తిలతర్పణపురి" అంటారు. తిలలు అంటే నువ్వులు, తర్పణాలు అంటే నీటిని విడిచి పెట్టడం, పురి అంటే స్థలం. శ్రీరాముడు తన పితృదేవతలకు సద్గతులు కల్పించడం కోసం నువ్వుల నీటిని విడిచి పెట్టిన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి తిల తర్పణపురి అని పేరు వచ్చింది.లింగాలుగా మారిన శ్రీరాముని పూర్వీకులు

తిలతర్పణపురిలో రాములవారు తన తండ్రి అయిన దశరథునికి నాలుగు పిండాలు పెట్టగా ఆ వంశంలోని వారు లింగాల రూపంలో మారటం జరిగిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తుంది. అందువల్ల ఈ ఊరిని తిలతర్పణపురిగా వ్యవహరించుసాగారు. పవిత్ర ధామంగా ఆలయం ముఖ్యంగా భారతదేశంలోనే 7 మోక్ష ధామాలుగా భావించే కాశీ, రామేశ్వరం, శ్రీవాంఛ్యం తిరువెంకాడు, గయ, త్రివేణి సంగమంతో సరిసమానమైన పవిత్ర స్థలంగా ఖ్యాతి చెందింది.

పితృదోషాలు నుంచి విముక్తి

ఎవరైతే తమ పూర్వీకులకు పితృ కార్యక్రమాలు నిర్వహించలేక ఎన్నో బాధలతో ఇబ్బంది పడుతుంటారో వారు ఈ ఆలయాన్ని దర్శించి పెద్దలకు తర్పణాలు వదలటం ద్వారా ఆ దోషాల నుంచి విముక్తి పొందగలరు.

నరముఖ బాల గణపతి ప్రత్యేకత

అంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే ఇక్కడ నర ముఖంతో ఉన్న గణపతి బాల గణపతిగా పూజలందుకుంటున్నాడు. గర్భాలయంలో గణపతి తొండం లేకుండా బాలగణపతి రూపంలో మనిషి ముఖంతో వెలసి ఉండడం విశేషం. ఇలాంటి ఆలయం చాలా అరుదుగా ఉంటుంది. దీన్నే ఆది వినాయక ఆలయం అని కూడా పిలుస్తారు.

ఇతర ఉపాలయాలు

తిలతర్పణపురి క్షేత్రంలో నరముఖ గణపతి తో పాటు పరమేశ్వరుడిని, స్వర్ణవల్లి దేవిని, సరస్వతి దేవిని కూడా దర్శించుకోవచ్చు.

అగస్త్యుడు పూజించే గణపతి

ప్రతి మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే సంకటహర చతుర్థి రోజు అగస్త్య మహర్షి స్వయంగా ఆది వినాయకుడిని పూజిస్తారని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ నరముఖ గణపతిని పూజించడం వల్ల విద్యార్థులకు బుద్ధి బలం పెరుగుతుందని, అఖండ విజయాలు సాధిస్తారని నమ్మకం. అంతేకాదు నరముఖ గణపతి దర్శనంతో కుటుంబ సంబంధాలు బలపడతాయని, కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

తిలతర్పణపురి నరముఖ గణపతి ఆలయం తమిళనాడులోని కూతనూరు సరస్వతీ ఆలయానికి 3 కి. మీల దూరంలోను, తిరునల్లార్ శని భగవానుని ఆలయానికి 25కి.మీ ల దూరంలోను వెలసి ఉంది. సిద్ధి బుద్ధిని ప్రసాదిస్తున్న ఈ నరముఖ గణపతి ఆలయాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం. ఓం శ్రీ మహాగణాధిపతయే నమఃఅంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చనే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం .

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్‌లో ఆఫ్-రోడ్ రేసింగ్‌?పై 'హోండా' ఫోకస్- కొత్త బైకులు విడుదలయ్యే అవకాశం! ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ & స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని హెచ్ఎంఎస్ఐ భావిస్తోంది, ఎందుకంటే ఇది అపార మైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఐడెమిట్సు హోండా వన్‌మేక్ రేస్'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది. అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా మోటో4250= వీఆర్3-ఆటోమపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది. మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. వివిధ భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంటూ ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.

**అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం**

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్తంభం వద్ద సాష్టాంగపడి మొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

**అన్నమయ్య జననం**

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

**తిరుమల పయనం**

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.



**శ్రీవారి దివ్య దర్శనం**

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకున్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు. **వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకున్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయం చుకుంటాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

**రాజాశ్రయం**

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

**వేంకటేశ్వరునితో ఐక్యం**

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిథుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చనే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురుని అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

**గురువారం పరిహారం!**

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

**దక్షిణామూర్తి ఆరాధన**

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

**కొబ్బరి చిప్పలో దీపారాధన**

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

**గోపూజ**

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

**దత్త పారాయణ**

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

**గురు క్షేత్రాల దర్శనం**

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురువపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

**పిల్లలు మాట వినడం లేదా!**

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు. విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చనే విషయాన్ని పాఠకులు గమనించాలి. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తిలక్ వర్మ వల్లే ఇండియా ఘోర ఓటమి

**• మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్**

ఐర్లాండ్ చేతిలో టీమిండియా 0–2 తో టీ20 సిరీస్ ఓడిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ఫాస్ట్‌లో జరిగిన సెండ్ టీ20 మ్యాచ్ లో కేవలం ఒక్క రన్ తేడాతో ఇండియా ఓడిపోగా 155 రన్స్ టార్గెట్ ను ఛేజ్ చేయడంలో టీమ్ ఫెయిల్ అయింది. ఈ మ్యాచ్ లో ఇండియా తరఫున హైయెస్ట్ స్కోరర్‌గా నిలిచి హాఫ్ సెంచరీ చేసిన వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ప్రెజెంట్ తీవ్ర విమర్శలు ఫేస్ చేస్తున్నాడు. మాజీ ఓపెనర్, మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్‌లో తిలక్ వర్మపై ఘాటు వ్యాఖ్యలు చేశాడు. తిలక్ టీమ్ విజయం కంటే తన పర్సనల్ గ్లోరీ కే ఎక్కువ ప్రయారిటీ ఇచ్చాడని శ్రీకాంత్ ఓపెన్ గా విమర్శించాడు. ఈ మ్యాచ్ లో తిలక్ వర్మ 46 బంతుల్లో 55 రన్స్ చేశాడు. టీమ్ లో ఎక్కువ సేపు క్రీజులో ఉన్నప్పటికీ రిక్వైర్డ్ రన్ రేట్ కు తగ్గట్లుగా అతను ఇన్నింగ్స్ ను యాక్సిలరేట్ చేయలేకపోయాడు. తిలక్‌తో పాటు మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు శివం దూబే (16 బంతుల్లో 20 రన్స్), అక్షర్ పటేల్ (18 బంతుల్లో 14 రన్స్) ల స్లో బ్యాటింగ్ ను కూడా శ్రీకాంత్ తీవ్రంగా తప్పుపట్టాడు. మిడిల్ ఫేజ్ లో ఇండియా



ఆడిన తీరు అస్సలు బాలేదని, అందరి స్ట్రైక్ రేట్లు చాలా పూర్ గా ఉన్నాయని చెప్పాడు. మిడిల్ ఓవర్లలో కాస్త సెటిల్ అయ్యాక అటాకింగ్ స్టార్ట్ చేయాలని, లేదంటే ఇలాగే మ్యాచ్ లు చేజారిపోతాయని శ్రీకాంత్ పేర్కొన్నాడు. తిలక్ వర్మ చేసిన తప్పులను శ్రీకాంత్ పర్టిక్యులర్ గా పాయింట్ అవుట్ చేశాడు. "తిలక్ వర్మ కేవలం తన కోసమే ఆడుకున్నట్లు కనిపించింది. సింగిల్స్, డబుల్స్ తీస్తూ మ్యాచ్ ను లాస్ట్ ఓవర్ వరకు లాగాలని చూశాడు. మ్యాచ్ ను చివర్లో గెలిపించి జెర్సీని పైకి లేపి సెలెబ్రేట్ చేసుకుంటూ హీరో అయిపోదామని అనుకున్నాడు. ఇలాంటి చిన్న టార్గెట్లను ఒక ఓవర్ ముందే ఛేజ్ చేసి ముగించాలి కానీ లాస్ట్ బాల్ వరకు తెచ్చి ప్రెజర్ పెంచకూడదు" అని శ్రీకాంత్ ఫైర్ అయ్యాడు. తిలక్ ఆటిట్యూడ్ టీమ్‌ను దెబ్బతీసిందని అతను చాలా గట్టిగా చెప్పాడు. తిలక్ వర్మ, అక్షర్, దూబే అవుట్ అయిన తర్వాత బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా కేవలం 10 బంతుల్లోనే 21 రన్స్ తో మెరుపు క్యామియో ఆడి ఇండియాను విక్టరీకి చాలా క్లోజ్ గా తెచ్చాడు. లాస్ట్ రెండు బాల్స్ లో ఇండియా గెలవడానికి 7 రన్స్ కావాల్సిన టైమ్‌లో హర్షిత్ సిక్స్ కొట్టే ట్రై లో అవుట్ అయ్యాడు. దీంతో ఇండియా ఒక్క రన్ దూరంలో నిలిచిపోయి సిరీస్‌ను కోల్పోయింది. మిడిల్ ఆర్డర్ లో ప్లేయర్లు ప్లాన్ మార్చుకోకపోతే ఫ్యూచర్ లో ఇంగ్లాండ్ టూర్ లోనూ ఇండియాకు కష్టాలు తప్పవని ఈ మాజీ క్రికెటర్ స్పష్టం చేశాడు.

# తొలి టీ20 మ్యాచ్ రద్దు



ఐర్లాండ్ పర్యటనలో ఎదురైన ఘోర పరాజయాన్ని మర్చిపోయి శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు బుధవారం నుంచి ఇంగ్లాండ్ జట్టుతో ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌లో సరికొత్తగా బరిలోకి దిగనుంది. చెస్టర్–లీ–స్ట్రీట్ వేదికగా జరగనున్న ఈ మొదటి పోరులో విజయం సాధించి ఘనంగా ప్రారంభించాలని టీమిండియా భావిస్తోంది. ఐర్లాండ్ పర్యటనలో పరాజయం తర్వాత జట్టు ప్రదర్శన, ఎంపికపై వరుసగా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై తొలి విజయాన్ని నమోదు చేయాలనే ఒత్తిడి భారీగా ఉంది. ఇంగ్లాండ్ జట్టుపై బలమైన ఆరంభం లభిస్తే జట్టుపై ఒత్తిడి తగ్గడమే కాకుండా ఆటగాళ్లలో కోల్పోయిన ఆత్మవిశ్వాసం కూడా తిరిగి వస్తుంది. కానీ ఈ మ్యాచ్‌కు వాతావరణం రూపంలో ఓ పెద్ద ఆటంకం ఎదురయ్యేలా కనిపిస్తోంది.ఐర్లాండ్ పర్యటన తరహాలోనే ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌కు కూడా వాతావరణం విలన్‌గా మారే అవకాశం ఉంది. చెస్టర్–లీ–స్ట్రీట్‌లో మ్యాట్ జరిగే సమయంలో వర్షం కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. రోజంతా ఆకాశం మేఘావృతమై ఉంటుందని.. గరిష్ట ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా మ్యాచ్ జరిగే సమయంలో వర్షం పడటానికి 35 శాతం వరకు ఆస్కారం ఉంది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటల నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత 3 గంటల వరకు అక్కడ విడతల వారీగా వర్షపు జల్లులు కురిసే అవకాశం ఉంది.



# టీమిండియా ప్లేయర్ల ఫిట్‌నెస్ పై గవాస్కర్ అనుమానం

ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ 2026 లో ఇండియా జర్నీ ఆస్ట్రేలియా చేతిలో ఓటమితో ముగిసింది. లాస్ట్ గ్రూప్ మ్యాచ్ లో కచ్చితంగా గెలవాల్సిన డూ–ఆర్–డై సిట్యుయేషన్ లో బరిలోకి దిగిన ఇండియా, ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ చేతిలో ఓడిపోయి సెమీఫైనల్ రేస్ నుంచి అవుట్ అయింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతూ మెరుపు హాఫ్ సెంచరీ చేయగా, ఓపెనర్లు స్మృతి మంధాన, షఫాలీ వర్మ సాలిడ్ స్టార్ట్ ఇచ్చారు. దీంతో ఇండియా 170/4 భారీ స్కోర్ చేసింది. 171 రన్స్ టార్గెట్ ఛేజింగ్‌లో ఆస్ట్రేలియా క్లాసిక్ బ్యాటింగ్ చూపించింది. ఫస్ట్ 10 ఓవర్లలో ఇండియా ఆసీస్ ను 72/3 కి కంట్రోల్ చేసినా, ఆ తర్వాత ఎల్లీస్ పెర్రీ, యాష్లే గార్డనర్ ల మధ్య వచ్చిన 100 రన్స్ పార్ట్‌నర్‌షిప్ మ్యాచ్ ను ఇండియా నుంచి లాగేసుకుంది. ఇండియా మెన్స్ టీమ్ ఐర్లాండ్ చేతిలో ఓడిన రోజే ఉమెన్స్ టీమ్ కూడా ఓడిపోవడం ఫ్యాన్స్ ను బాగా అప్‌సెట్ చేసింది. ఈ ఓటమిపై ఇండియన్ క్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ చాలా ఘాటుగా స్పందించాడు. ఆస్ట్రేలియా చేతిలో ఇండియా ఓడిపోవడం తనకు పెద్ద సర్ప్రైజ్ ఏమీ అనిపించలేదని చెప్పాడు. నిజానికి సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లోనే ఇండియా టోర్నీ నుంచి వర్చువల్ గా అవుట్ అయిందని గవాస్కర్ విశ్లేషించాడు. "సౌతాఫ్రికాపై ఇండియా కచ్చితంగా గెలవాల్సింది. కానీ ఆ మ్యాచ్ లో

# ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లిన హైదరాబాద్!

**వరంగల్‌ను చిత్తుగా ఓడించిన హైదరాబాద్**

టీజీ 20 లీగ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. లీగ్‌లో ఏ జట్టుకూ సాధ్యం కాని రీతిలో వరుసగా ఐదో విజయం నమోదు చేసింది. తాజాగా వరంగల్ వారియర్స్‌పై ఆల్‌రౌండ్ ప్రదర్శతో అదరగొడుతూ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 174 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ నాలుగు వికెట్లు కోల్పోయి 15.3 ఓవర్లలోనే అందుకుంది. కెప్టెన్ అభిరథ్ రెడ్డి (101 పరుగులు, 43 బంతుల్లో) సెంచరీతో అదరగొట్టాడు. గణేశ్ (50 పరుగులు) రాణించాడు. వరంగల్ బౌలర్లలో సల్మాన్, క్రాంతి, కులకర్ణి తలో 1 వికెట్ దక్కించుకున్నారు. టార్గెట్ పెద్దదేమీ కాకపోయినా, హైదరాబాద్‌కు మూడో ఓవర్లో షాక్ తగిలింది. సాయి వికాస్ (10), అజయ్ గౌడ్ (0) రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాతి ఓవర్లోనే అన్విత్ (4) కూడా పెవిలియన్‌కు చేరాడు. దీంతో హైదరాబాద్ 42కే 3 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో హైదరాబాద్‌ను కెప్టెన్ అభిరథ్ రెడ్డి, గణేశ్ ఆదుకున్నారు. తొలుత క్రీజులో సెట్ అయ్యేందుకు ప్రయత్నించారు. ఆ తర్వాత నెమ్మదిగా గేరు మార్చారు. చెత్త బంతులకు బౌండరీలకు పంపిస్తూ మంచి



భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ క్రమంలోనే తొలుత గణేశ్ హాఫ్ సెంచరీ చేశాడు. 30 బంతుల్లోనే గణేశ్ ఈ మార్క్ అందుకున్నాడు. అయితే ఆ తర్వాత బంతికే 11.3 వద్ద గణేశ్ పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇద్దరు నాలుగో వికెట్‌కు 49 బంతుల్లో 77 పరుగులు పార్ట్‌నర్‌షిప్ చేశారు. ఇది హైదరాబాద్ విజయానికి కీలకంగా మారింది. ఆ తర్వాత వచ్చిన ప్రణవ్ వర్మతో అభిరథ్ రెడ్డి స్కోర్‌ను ముందుకు నడిపించాడు. అతడు 29 బంతుల్లో అర్ధ శతరం నమోదు చేశాడు. ఆ తర్వాత వేగం పెంచేశాడు. దీంకో లక్ష్యం కరిగిపోయింది. ఐదో వికెట్‌కు ప్రణవ్‌తో కలిపి అభిరథ్ 24 బంతుల్లోనే 59 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ క్రమంలోనే ఈ టోర్నీలో తొలి శతకం కూడా అందుకున్నాడు. 16వ ఓవర్లో ఫోర్, సిక్స్‌తో సెంచరీ పూర్తవ్వడమే కాకుండా, మ్యాచ్‌ను కూడా ముగించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన వరంగల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. కెప్టెన్ అమన్ రావు పేరాల (45 పరుగులు), రిషికేత్ (38 పరుగులు) ఆకట్టుకున్నారు. చివర్లో కులకర్ణి 7 బంతుల్లో 24 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. హైదరాబాద్ బౌలర్లలో అజయ్ గౌడ్ మూడు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. దేవ్ మెహ్‌తా, అఖిల్, అశ్విన్, ప్రణవ్ వర్మ, అభిరత్ రెడ్డి తలో 1 వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో హైదరాబాద్ టీజీ20 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగానూ ఘనత సాధించింది! అయితే అధికారికంగా కన్ఫర్మ్ కావాల్సి ఉంది. గ్రూప్ దశలో హైదరాబాద్ మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ ఛాంపియన్స్ తమ తదుపరి మ్యాచ్ కరీంనగర్ డైమండ్స్‌తో జులై 04న, అనురాగ్ నల్గొండ నైట్స్‌తో జులై 06న ఆడనుంది.



# మైండ్ గేమ్ మొదలుపెట్టిన ఇంగ్లాండ్

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు సర్వం సిద్ధమైంది. బుధవారం చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా తొలి టీ20 జరగనుంది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్.. మ్యాచ్‌కు ఒకరోజు ముందే తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించి షాక్ ఇచ్చాడు. ఐర్లాండ్ చేతిలో ఊహించని సిరీస్ ఓటమిని చవిచూసిన టీమిండియా.. బలమైన ఇంగ్లాండ్‌ను వారి సొంతగడ్డపై ఎలా ఎదుర్కొంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్ ఇటీవల న్యూజిలాండ్ చేతిలో టెస్ట్ సిరీస్‌లో ఓడిపోయింది.భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ బుధవారం ప్రారంభం కానుంది. చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే భారత జట్టు.. ఇంగ్లాండ్‌కు చేరుకుని ప్రాక్టీస్ కూడా ప్రారంభించింది. ఇక ఇటీవలే న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో ఓడిపోయిన ఇంగ్లాండ్.. స్వల్ప వ్యవధిలో భారత్‌తో సిరీస్‌కు సిద్ధమైంది. అయితే టెస్ట్ మ్యాచ్‌కు ఒకరోజు ముందు తుది జట్టు ప్రకటించే అలవాటు ఉన్న ఇంగ్లాండ్.. టీ20 మ్యాచ్‌కు ముందు సైతం అదే సంప్రదాయాన్ని కొనసాగించింది. టీమిండియాతో జరిగే తొలి టీ20 మ్యాచ్ కోసం ఒకరోజు ముందే ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. హ్యారీ బ్రూక్ సారథ్యంలో ఇంగ్లీష్ జట్టు ఈ సిరీస్‌లో తలపడుతోంది. జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచుకు దూరమయ్యాడు. కాగా భారత్ ఇటీవల ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో చిత్తుగా ఓడిపోయింది. రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి.. చరిత్రలో తొలిసారి ఐర్లాండ్ చేతిలో సిరీస్ కోల్పోయింది. దీంతో ఇంగ్లాండ్‌తో ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# స్వీడన్‌పై ఫ్రాన్స్ ఘన విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026లో ఫ్రాన్స్ జట్టు సరికొత్త రికార్డులతో దూసుకుపోతోంది. న్యూయార్క్ వేదికగా జరిగిన 'రౌండ్ ఆఫ్ 32' నాకౌట్ మ్యాచ్‌లో స్వీడన్‌పై ఫ్రాన్స్ 3–0 తేడాతో ఘనవిజయం సాధించి రౌండ్ ఆఫ్ 16 కి అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో ఫ్రాన్స్ కెప్టెన్ కలియన్ ఎంబాపె రెండు అద్భుతమైన గోల్స్‌తో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, తన పేరిట పలు రికార్డులను లిఖించుకున్నాడు. ఎంబాపె పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోకు వీరాభిమాని. ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి కొన్ని క్షణాల ముందు మైఖేల్ ఒలిసే, ఉస్మానే డెంబెలే అందించిన పాస్‌ను అందుకుని ఎంబాపె ఫ్రాన్స్ ఖాతాలో మొదటి గోల్ వేశాడు. సెకండ్ హాఫ్ ప్రారంభమైన వెంటనే ఫ్రాన్స్ మరింత దూకుడు పెంచింది. మైఖేల్ ఒలిసే అందించిన పాస్‌తో పారిస్ సెయింట్–జర్మన్ వింగర్ బ్రాడ్లీ బార్కోలా జట్టుకు రెండో గోల్ అందించాడు. మ్యాచ్ మధ్యలో ఒలిసే అందించిన మరో అద్భుతమైన పాస్‌ను ఎంబాపె గోల్‌గా మలిచి ఫ్రాన్స్ విజయాన్ని 3–0 తో ఖాయం చేశాడు. ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లలో అత్యధిక గోల్స్ చేసిన తన పాత రికార్డును ఎంబాపె మరింత ముందుకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం నాకౌట్ స్టేజ్‌లలో అతని మొత్తం గోల్స్ సంఖ్య 9కి చేరింది. ఈ రెండు గోల్స్‌తో వరల్డ్ కప్ చరిత్రలో ఎంబాపె చేసిన మొత్తం గోల్స్ సంఖ్య 18కి చేరింది. లియోనెల్ మెస్సి ఆల్‌టైమ్ రికార్డు (19 గోల్స్)కు అతను కేవలం ఒకే ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు.ఈ టోర్నమెంట్‌లో 6 గోల్స్, రెండు అసిస్ట్‌లతో ఎంబాపె ప్రస్తుతం గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.మొదటి గోల్ చేసిన తర్వాత ఎంబాపె నేరుగా వెళ్లి తన మేనేజర్/కోచ్ ను ఆలింగనం చేసుకున్నాడు. ఇటీవలే తన తల్లి అంత్యక్రియలకు హాజరై తిరిగి వచ్చిన కోచ్‌కు ఈ గోల్ ద్వారా జట్టు మొత్తం తమ మద్దతును, ఐక్యతను చాటిచెప్పింది. ఫ్రాన్స్ జట్టు ఈ ప్రపంచకప్‌లో ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి, 13 గోల్స్ చేసి కేవలం 2 గోల్స్ మాత్రమే సమర్పించుకుని అజేయంగా నిలిచింది. రౌండ్ ఆఫ్ 16 లో ఫ్రాన్స్ జట్టు పరాగ్వే తో తలపడనుంది. జర్మనీని పెనాల్టీ షూటౌట్‌లో ఓడించి పరాగ్వే రౌండ్ ఆఫ్ 16 కి దూసుకొచ్చింది. అంతకుముందు జరిగిన మరొక రౌండాఫ్ 32 మ్యాచ్‌లో ఐవరీ కోస్ట్‌పై నార్వే విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో నార్వే 2–1తో ఐవరీ కోస్ట్‌పై గెలిచి ప్రిక్వార్టర్స్‌లో ప్రవేశించింది.

# ఈక్వెడార్ ను 2-0తో చిత్తు చేసిన మెక్సికో



ఫిఫా వరల్డ్ కప్ 2026 రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ మ్యాచ్ లో కో–హోస్ట్ మెక్సికో సంచలన విజయం సాధించింది. మంగళవారం తమ ఐకానిక్ అజ్టెకా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో ఈక్వెడార్ ను 2–0 తేడాతో ఊచకోత కోసింది. ఈ బిగ్ విక్టరీతో మెక్సికో ఏకంగా 40 ఏళ్ల నాకౌట్ శాపాన్ని బద్దలు కొట్టింది. లాస్ట్ టైమ్ మెక్సికో 1986 లో తాము వరల్డ్ కప్ ఆర్గనైజ్ చేసినప్పుడు మాత్రమే నాకౌట్ మ్యాచ్ లో గెలిచింది, ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఆ మ్యాజిక్ రిపీట్ అయింది. తుఫాను వాతావరణం వల్ల మ్యాచ్ ఒక గంట లేట్ గా స్టార్ట్ అయినప్పటికీ హోమ్ టీమ్ ప్లేయర్లు గ్రౌండ్ లోకి రాగానే అటాకింగ్ గేమ్ తో ఈక్వెడార్ ను వణికించారు. మ్యాచ్ స్టార్టింగ్ నుంచే మెక్సికో ఫుల్ డామినేషన్ చూపించింది. 17 ఏళ్ల వండర్ కిడ్ గిల్బర్టో మోరా ఈ మ్యాచ్ ప్లేయింగ్ ఎలెవన్ లో ఛాన్స్ దక్కించుకుని, 1958 లో పీలే తర్వాత వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్ లో ఆడిన సెకండ్ యంగెస్ట్ ప్లేయర్‌గా హిస్టరీ క్రియేట్ చేశాడు. మ్యాచ్ 22వ నిమిషంలో రోబెర్టో అల్వారాడో ఇచ్చిన పాస్ ను అందుకున్న జూలియన్ క్వినోన్స్ లెఫ్ట్ వింగ్ నుంచి దూసుకెళ్లి ఈక్వెడార్ కీపర్ హెర్నాన్ గాలిండెజ్ ను దాటించి ఒక మైండ్ బ్లోయింగ్ గోల్ కొట్టాడు. దీంతో స్టేడియం అంతా ఫ్యాన్స్ అరుపులతో హోరెత్తిపోయింది. ఆ తర్వాత 30వ నిమిషంలో జూలియన్ ఇచ్చిన అద్భుతమైన అసిస్ట్ తో ఫుల్హామ్ స్ట్రైకర్ రావుల్ జిమెనెజ్ బాల్ ను టాప్ కార్నర్ లోకి రాకెట్ లా పంపి మెక్సికోకు 2–0 లీడ్ ఇచ్చాడు. సెకండ్ హాఫ్ లో ఈక్వెడార్ కోచ్ సెబాస్టియన్ బెక్కాసెక్ చాలా చేంజెస్ చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. మెక్సికో డిఫెండర్ సీజర్ మోంటెస్. ఈక్వెడార్ అటాక్ ను పక్కాగా బ్లాక్ చేశాడు. ఈక్వెడార్ ప్లేయర్ జాన్ యెబోవా కొట్టిన కొన్ని షాట్లను మెక్సికో కీపర్ రావుల్ రాంజెల్ సూపర్ సేవ్స్ తో అడ్డుకున్నాడు. ఈ టోర్నీలో ఫ్రాన్స్, అర్జెంటీనాలతో పాటు గ్రూప్ స్టేజ్ లో ఆడిన మూడు మ్యాచులూ గెలిచిన ఏకైక థర్డ్ టీమ్ మెక్సికో కావడం విశేషం, పైగా ఇప్పటివరకు ఒక్క గోల్ కూడా సమర్పించుకోకుండా క్లీన్ షీట్ మెయింటైన్ చేస్తోంది. మ్యాచ్ లాస్ట్ మినిట్స్ లో ఈక్వెడార్ ప్లేయర్ పీరో హింకాపీ అంపైర్ తో గొడవపడి రెడ్ కార్డ్ తెచ్చుకోవడంతో వారి కథ కంప్లీట్‌గా ముగిసింది. అజ్టెకా స్టేడియంలో ఆడిన లాస్ట్ 10 వరల్ కప్ మ్యాచుల్లో మెక్సికోకు ఇప్పటివరకు ఓటమనేదే లేదు. 1970, 1986 వరల్డ్ కప్ ఫైనల్స్ కు హోస్ట్ గా ఉన్న ఈ గ్రౌండ్ సెంటిమెంట్ ఆదివారం జరగబోయే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ లోనూ తమను గెలిపిస్తుందని మెక్సికో ఫ్యాన్స్ ఫుల్ కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. నెక్ట్స్ రౌండ్ లో ఇంగ్లాండ్ లేదా డీఆర్ కాంగో టీమ్ తో మెక్సికో తలపడనుంది. క్వార్టర్ ఫైనల్స్ నుంచి జరగబోయే వరల్డ్ కప్ మ్యాచ్ లన్నీ కంప్లీట్‌గా యునైటెడ్ స్టేట్స్ (అమెరికా) లోనే జరగబోతున్నాయని, కాబట్టి హోమ్ గ్రౌండ్ లో ఆడే లాస్ట్ మ్యాచ్ లో ఈక్వెడార్ ను దెబ్బకొట్టడం చాలా హ్యాపీగా ఉందని మెక్సికో ఫ్యాన్స్ అంటున్నారు.

# షూటింగ్ చేస్తూ ఎంబీబీఎస్ పరీక్షలు రాశా: శ్రీలీల

నటి శ్రీలీల తన సినీ కెరీర్‌తో పాటు వైద్య విద్యను ఎలా కొనసాగించిందో వెల్లడించింది. 'డాక్టర్స్ డే' సందర్భంగా మాట్లాడుతూ 'వైరల్ వయ్యారి' పాట చిత్రీకరణ జరుగుతున్న సమయంలో కూడా ఎంబీబీఎస్ పరీక్షలకు ప్రాధాన్యం ఇచ్చానని తెలిపింది. "డాక్టర్ కావడం నా చిన్ననాటి కల. అదే నా అతిపెద్ద అభిరుచి. 'వైరల్ వయ్యారి' షూటింగ్ జరుగుతున్న సమయంలో కూడా నా ఎంబీబీఎస్ పరీక్షలకే మొదటి ప్రాధాన్యం ఇచ్చాను. షూటింగ్ పూర్తయ్యాక వెంటనే ప్రాక్టికల్స్‌కు వెళ్లేదాన్ని. మధ్యలో విరామం దొరికితే మళ్లీ సెట్స్‌కు వచ్చి షూటింగ్‌లో పాల్గొనేదాన్ని. ఇది అంత సులభం కాదు. కానీ వైద్య విద్య నాకు ఎంతో విలువైనది" అని శ్రీలీల చెప్పింది. 'వైరల్ వయ్యారి' పాట 'జూనియర్' సినిమాలోనిది. ఈ చిత్రంలో కీరిటి రెడ్డి హీరోగా నటించగా, దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సాయి కొర్రపాటి నిర్మించారు. ప్రస్తుతం శ్రీలీల పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్', తమిళ చిత్రం 'పరాశక్తి', అలాగే అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ హిందీ రొమాంటిక్ మ్యూజికల్ చిత్రంలో నటిస్తోంది.



# 'హైలెస్సో'లో శివాజీ పాత్ర రివీల్.. విలన్‌గా 'లైలం బాబు' లుక్ విడుదల

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'హైలెస్సో' సినిమా నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. నటుడు శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. సినిమాలో ఆయన పాత్ర పేరును కూడా వెల్లడించింది. ఈ చిత్రంలో శివాజీ 'లైలం బాబు' అనే శక్తిమంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. 'ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో త్వరలో పెద్ద తెరపై కనిపిస్తారు' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ వజ్ర వారాహి సినిమాస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఏ నోబడీ' చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న శివాజీ, ఈ సినిమాలోనూ మరోసారి ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. దర్శకుడు ప్రసన్న కుమార్ కోటకు ఇది తొలి చిత్రం. గతేడాది సెప్టెంబర్‌లో సంప్రదాయ పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది సుడిగాలి సుధీర్‌కు హీరోగా ఐదో సినిమా. ఇప్పటికే హీరోయిన్ నక్షా శరణ్ పోషిస్తున్న 'జెస్సీ' పాత్రను కూడా చిత్రబృందం పరిచయం చేసింది. నటాషా సింగ్, నక్షా శరణ్ కథానాయికలుగా నటిస్తుండగా, కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బేవర దుహిత శరణ్య కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వ్యవసాయ కుటుంబాల్లో తరచూ వినిపించే స్థానిక పలుకుబడి నుంచే 'హైలెస్సో' అనే టైటిల్‌ను తీసుకున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలు, త్యాగం, సంఘర్షణ వంటి అంశాలను ప్రతిబింబిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్, రచయితగా చింతా శ్రీనివాస్ పని చేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.



# ఢిల్లీ హైకోర్టులో ఇళయరాజాకు ఎదురుదెబ్బ



ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజాకు 134 సినిమాల పాటల యాజమాన్య హక్కులకు సంబంధించిన కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గతంలో జారీ చేసిన మధ్యంతర నిషేధాజ్ఞను ఎత్తివేయాలని ఆయన దాఖలు చేసిన అభ్యర్థనను కోర్టు పూర్తిగా తిరస్కరించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులు యథాతథంగా కొనసాగనున్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ వివాదంలో ప్రముఖ సంగీత సంస్థ 'సారేగామా' రంగంలోకి దిగి, ఆ 134 చిత్రాల్లోని పాటలపై పూర్తి కాపీరైట్ హక్కులు తమకే ఉన్నాయని, తాము చట్టబద్ధంగానే వాటిని పొందామని కోర్టుకు తెలిపింది. మరోవైపు, సదరు సినిమాలకు తానే ప్రాణం పోశానని, తాను స్వరపరిచిన పాటలపై మరెవరికో హక్కులు ఉండటం ఏంటని, వాటిపై తనకు కూడా పూర్తి అధికారాలు ఉంటాయని ఇళయరాజా గట్టిగా వాదిస్తున్నారు. ఈ కాపీరైట్ అంశంపై ఇరు పక్షాల మధ్య గత కొంతకాలంగా న్యాయపోరాటం నడుస్తోంది. మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలన్న ఇళయరాజా అప్పీల్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ఆదేశాలను ఎత్తివేయాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. ఈ కాపీరైట్ వివాదంపై పూర్తిస్థాయి విచారణ జరిగి, తుది తీర్పు వెలువడే వరకూ ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులే కొనసాగుతాయని వెల్లడించింది. భారతీయ సంగీత పరిశ్రమలో ఒకేసారి ఇన్ని సినిమాల పాటల హక్కులపై వివాదం రేగడం ఇదే మొదటిసారి కావడంతో, ఈ కేసు తుది తీర్పు భవిష్యత్తులో కాపీరైట్ చట్టాల విషయంలో అత్యంత కీలక ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అఖిల్ 'లెనిన్'.. కలిసొస్తుందా?



అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన లెనిన్ సినిమా ట్రైలర్ విడుదలైన తర్వాత సోషల్ మీడియాలో భారీ చర్చ మొదలైంది. చాలా కాలంగా సరైన విజయాన్ని ఎదురుచూస్తున్న అఖిల్ కు సినిమా కీలకంగా మారడంతో ట్రైలర్ పై అందరి దృష్టి పడింది. అయితే ట్రైలర్ కు వస్తున్న రెస్పాన్స్ లో ఆసక్తికరమైన అంశం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అదే.. సినిమా కథను ట్రైలర్ లోనే ఎక్కువగా చూపించారా? అనే చర్చ. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా రాయలసీమ పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో సాగే యాక్షన్ డ్రామాగా కనిపిస్తోంది. ట్రైలర్ లో అఖిల్ ను గతంలో కనిపించని రా అండ్ రస్టిక్ లుక్ లో చూపించారు. స్థానిక యాస, మాస్ యాక్షన్, ఎమోషనల్ సీన్స్, తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ కు బలం చేకూర్చాయి. దీంతో సినిమా కమర్షియల్ గా మంచి స్థాయిలో ఉండొచ్చనే అభిప్రాయం ప్రేక్షకుల్లో ఏర్పడింది

అయితే ట్రైలర్ ను మరో యాంగిల్ లో చూసేవాళ్లు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కథలో కీలక జర్నీ దాదాపు మొత్తం ట్రైలర్ లోనే చూపించారని వారు అంటున్నారు. హీరో సాధారణ వ్యక్తిగా కనిపించడం, అతని జీవితంలో విషాదం, ఆ తర్వాత రివెంజ్ కోసం చేసే పోరాటం, చివరికి మెయిన్ విలన్ తో తలపడే స్థాయి వరకు కథ ఎలా సాగుతుందో ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోందని అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా ట్రైలర్ అంటే ఆసక్తి పెంచాలి కానీ కథ మొత్తాన్ని చెప్పకూడదని చాలామంది భావిస్తారు. ముఖ్యంగా థ్రిల్లింగ్ మూమెంట్స్, ట్విస్టులను దాచిపెడితేనే ప్రేక్షకుడు థియేటర్ కు వెళ్లినప్పుడు కొత్త అనుభూతి పొందుతాడని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో లెనిన్ ట్రైలర్ మాత్రం ఆ సస్పెన్స్‌కు పెద్దగా అవకాశం ఇవ్వలేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దీనిని మేకర్స్ ప్లాన్ దా తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయమూ ఉంది. ఇటీవల ఆడియన్స్ స్టార్ హీరోలు చూసి థియేటర్లకు రావడం లేదు. కథలో బలం ఉందనే నమ్మకం కలిగితేనే వెళ్లాలని నిర్ణయించుకుంటున్నారు. అందుకే కథలోని ఎమోషన్ ను ముందుగానే చూపించి ప్రేక్షకుల్లో విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ట్రైలర్‌ను కట్ చేసి ఉండొచ్చని కొందరు చెబుతున్నారు. అయితే ఇలాంటి ప్రయత్నం సక్సెస్ కావాలంటే సినిమా ఎగ్జిక్యూషన్ చాలా బలంగా ఉండాలి. ట్రైలర్ లో కనిపించిన సీన్స్ కంటే థియేటర్ లో మరింత ఎఫెక్టివ్ ట్రీట్మెంట్, ఎమోషన్స్, యాక్షన్ ఎలివేషన్స్ ఉంటేనే ప్లాన్ వర్కౌట్ అవుతుంది. లేదంటే ప్రేక్షకుడు ముందే కథ అర్థమైపోయిందనే భావనతో కొంత నిరాశ చెందే అవకాశమూ ఉంటుంది. ఏదేమైనా ఇప్పుడు లెనిన్ ట్రైలర్ సినిమా గురించి అందరూ మాట్లాడుకునేలా చేసింది.

# యశ్ 'టాక్సిక్' నుంచి పవర్‌ఫుల్ గ్లింప్స్.. ఇది పెద్దలకు మాత్రమే!




రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. ఈ సినిమా నుంచి తాజాగా ఓ ఆసక్తికరమైన గ్లింప్స్ వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల చేసింది. 'లేడీస్ & లేడీస్' పేరుతో రిలీజ్ చేసిన ఈ వీడియో, సినిమాలోని మహిళా పాత్రలను ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ వీడియో సినిమాలోని డార్క్, స్టైలిష్ ప్రపంచాన్ని ఆవిష్కరించింది. పవర్, మిస్టరీ, యాటిట్యూడ్‌తో నిండిన ఈ గ్లింప్స్‌లో హీరోయిన్ల లుక్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా, "పిల్లలు దూరంగా ఉండండి.. తల్లిదండ్రులు మీ పిల్లలను దూరంగా ఉంచండి.. తాతయ్యలు, మీ మనవళ్లను దూరంగా ఉంచండి.. ముత్తాతలు, మీ సొంత రిస్క్‌తో చూడండి" అంటూ వీడియో మొదట్లోనే ఇచ్చిన హెచ్చరిక, సినిమా ఎంత బోల్డ్‌గా, వైల్డ్‌గా ఉండబోతుందో స్పష్టం చేసింది. ఈ వీడియోలో కనిపించిన నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి తమ ప్రజెన్స్‌తో ప్రతి ఫ్రేమ్‌ను డామినేట్ చేశారు. నయనతార ఎంతో తీవ్రమైన, దృఢమైన పాత్రలో కనిపిస్తుండగా, కియారా అద్వానీ ఆకర్షణీయమైన, విషాదభరితమైన ఎనర్జీతో ఆకట్టుకుంది. అలాగే, తారా సుతారియా ఉల్లాసంగా, రుక్మిణి వసంత్ తీవ్రమైన లుక్‌లో, హ్యూమా ఖురేషి ఆకర్షణీయమైన స్టీలీ గ్లింప్స్‌తో తమ పాత్రల తీరును తెలియజేశారు. దీనికి తోడు ఓ మహిళ చెప్పే వాయిస్ ఓవర్ వీడియోకి మరింత మిస్టరీని జోడించింది. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అనంతరం హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రం ఆగస్ట్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com